teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 58 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 2 ఆగస్టు 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## స్వాతంత్ర్య దినోత్సవం కోసం ఆలోచనలను పంచుకోవాలి

**ప్రధాని మోదీ పౌరులను ఆహ్వానం**



న్యూ ఢిల్లీ, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కోసం పౌరులందరూ తమ ఆలోచనలను అందించాలని ఆహ్వానించారు. సోషల్ మీడియా పోస్ట్‌లో, MyGov మరియు NaMo యాప్‌లోని ఓపెన్ ఫోరమ్‌లలో తమ ఆలోచనలను పంచుకోవాలని మోదీ పౌరులను కోరారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్
ఆ తరువాత ఫలితాలు వెల్లడి
ఈనెల 7వ తేదీన ఈసీ నోటిఫికేషన్ విడుదల




02

## మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే


వ్యాపార వర్గాలకే కేంద్ర ప్రభుత్వ సేవలు
బీహార్ లో పేదల ఓట్లను తొలగిస్తున్నారంటూ ఆరోపణ
పేదలు ఓటు వేయకూడదా..?
కేంద్రంపై మండిపడ్డ కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్



02

## 2023 జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ ప్రకటన

తెలంగాణ చిత్రం బలగంకు సైతం అవార్డు
ఊరు పల్లెటూరు పాటకు గాను బెస్ట్ లిరిక్స్ అవార్డు



02





## తెలంగాణాలో వ్యర్థ నిర్వహణ సంక్షోభం

### విపరీతంగా పెరుగుతున్న కాలుష్యం

- పర్యావరణం, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం
- పిసిబి నిధుల విడుదల, పనితీరులో సవాళ్లు
- రోజుకు 60.3 కోట్ల లీటర్ల కలుషిత జలాల విడుదల
- 11,522 టన్నుల ఘన, 1,300 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సైతం
- ఏటా 74,339 టన్నుల ఈ- వేస్ట్ పారబోత
- కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల వెల్లడి





తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయి. ఎలక్ట్రానిక్ వేస్ట్‌తోపాటు ఘన, బయో, నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పోగవుతున్నాయి. జీవరాశులకు ప్రాణాధారమైన గాలి, నీరు, భూమిని కలుషితం చేస్తున్నాయి. మానవాళితోపాటు సకల జీవరాశుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి.

02

## గొర్రెల పంపిణీ పథకంలో వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు

మాజీ ఓఎస్‌డీ కల్యాణ్ ఇంట్లో సోదాలు
200లకుపైగా బ్యాంక్ పాస్‌బుక్‌లు సీజ్
బెట్టింగ్ యాప్స్‌లోనూ ఖాతాలను ఉపయోగం
31సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులు సీజ్
33 జిల్లాల్లో రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు
కుంభకోణంపై అధికారిక ప్రకటన చేసిన ఈడీ



హైదరాబాద్, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సంచలన ప్రకటన

మిగతా 2 లో

## రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్హెచ్ఆర్సీ సీరియస్

గల్లంతైన కార్మికులను వెలికితీత ఆలస్యంపై ప్రశ్న
నాలుగు వారాల్లో నివేదిక సమర్పించాలని ఆదేశం
లాయర్ రామారావు ఫిర్యాదు ఆధారంగా విచారణ




02



## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

బీజేపీ పిర్యాదు చేసిన కేసును కొట్టివేసిన హైకోర్టు

.. వివరాలు 2లో

## బనకచర్ల ప్రాజెక్టుపై లోపాయికారీ ఒప్పందం..?



లోకేష్ డైర్యానికి సీఎం రేవంత్ రెడ్డి, బీజేపీ మద్దతు
బనకచర్ల ప్రాజెక్టుపై రాజకీయం
కాళేశ్వరం అనుమతులపై ఆరోపణలను తిప్పికొట్టిన బీఆర్ఎస్
రేవంత్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు

## యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు వేగవంతం

వచ్చే జనవరి నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి
యాదాద్రి పవర్ ప్లాంట్ లోని మొదటి యూనిట్ ప్రారంభం
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్రారంభం
ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేస్తామని వెల్లడి
ఉద్యోగుల కోసం సకల సౌకర్యాలతో టౌన్‌షిప్ నిర్మాణం



02

## జీహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు పదోన్నతులు

ఈ మేరకు ప్రభుత్వ నిర్ణయం
షరతుతో జరుగనున్న పదోన్నతులు
స్పష్టం చేసిన రాష్ట్ర ప్రభుత్వం




హైదరాబాద్, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. గెజిటెడ్ హెడ్ మాస్టర్ (జీహెచ్ఎం), స్కూల్ అసిస్టెంట్

మిగతా 2 లో

## ఫాల్కన్ కుంభకోణం కేసులో కీలక పరిణామం

సంస్థకు చెందిన ఆస్తులను ఈడీ జప్తు
రూ.18.14 కోట్ల 12 స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు ప్రకటన



02



## దేశంలో బెట్టింగ్ యాప్స్‌ను పూర్తిగా నిషేధించాలి

సుప్రీంకోర్టులో డాక్టర్ కే ఏ పాల్ పిల్ దాఖలు
బెట్టింగ్ యాప్స్ పై సుప్రీం కోర్టులో విచారణ
కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ.. స్పందించని కేంద్రం
అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం

05

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ

ఇరిగేషన్, న్యాయశాఖ, జీఏడీ సెక్రటరీలు సభ్యులుగా ఏర్పాటు
నివేదికను అధ్యయన లక్ష్యంగా కమిటీ కార్యాచరణ
ఈనెల 4న కేబినెట్‌కు సమర్పించనున్న సారాంశం



02

# తెలంగాణాలో వ్యర్థ నిర్వహణ సంక్షోభం

హైదరాబాద్, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ చూసినా వ్యర్థాలు కుప్పలు తెప్పలుగా పేరుకుపోతున్నాయి. ఎలక్ట్రానిక్ వేస్ట్‌తోపాటు ఘన, బయో, నిర్మాణ, ప్లాస్టిక్ వ్యర్థాలు విపరీతంగా పోగవుతున్నాయి. జీవరాశులకు ప్రాణాధారమైన గాలి, నీరు, భూమిని కలుషితం చేస్తున్నాయి. మానవాళితోపాటు సకల జీవరాశుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. రాష్ట్రంలో ఏటేటా పరిశ్రమల నుంచి వ్యర్థాల విడుదల గణనీయంగా ఉందనే విషయాన్ని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) గణాంకాలు వెల్లడిస్తున్నాయి. అయితే వ్యర్థాల నియంత్రణ, నిర్వహణ, శుద్ధి చేయాల్సిన పీసీబీకి ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులను కూడా కేటాయించకపోవడం గమనార్హం. 2014-15 సంవత్సరం నుంచి ప్రభుత్వం పీసీబీకి నిధులు, గ్రాంట్లను కేటాయించడం లేదు. కేవలం ఆపరేషన్, రెన్యూవల్ కన్సెంట్ రూపంలో ఆసుపత్రులు, పరిశ్రమలు చెల్లించే ఫీజులే పీసీబీకి ఆదాయం వనరులుగా మారాయి.



**పరిశ్రమల నుంచి కలుషిత జలాలు**

రాష్ట్రంలో పరిశ్రమలను రెడ్, ఆరెంజ్, గ్రీన్, వైట్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించారు. ఇందులో రెడ్ కేటగిరీ అత్యంత హానికారక పరిశ్రమల కిందికి వస్తుంది. రాష్ట్రంలో 3,838 రెడ్ కేటగిరీ పరిశ్రమలు ఉన్నాయి. 4,330 ఆరెంజ్, 1,332 గ్రీన్, 2,692 వైట్ కేటగిరీ పరిశ్రమలు ఉన్నాయి. 2,193 పరిశ్రమలు రోజుకు 60.3 కోట్ల లీటర్ల కలుషిత జలాలను విడుదల చేస్తున్నాయి. ఈ వ్యర్థాలు నీరు చెరువులు, కాలువలు, పంట పొలాలు, భూగర్భంలోకి ఇంకుతున్నాయి. 3,024 పరిశ్రమలు ఏటా 3.17 లక్షల టన్నుల ప్రమాదక వ్యర్థాలను విడుదల చేస్తున్నాయి. ఇందులో 94,131 టన్నులు పునర్వినియోగించదగిన వ్యర్థాలు కాగా.. 2,085 టన్నులు దహనం చేయగల వ్యర్థాలు, 1,10,930 టన్నులు కో-ప్రాసెసింగ్, 1,09,943 టన్నులు భూమిలో నింపే వ్యర్థాలు.

**ఘన వ్యర్థాలూ ఘనమే.**

రోజుకు 11,522 టన్నుల ఘన వ్యర్థాలు విడుదలవుతున్నాయి. ఇందులో జీహెచ్‌ఎంసీ పరిధిలో 7,206 టన్నులు కాగా 4,316 టన్నులు మున్సిపాలిటీ, పంచాయతీల నుంచి విడుదల అవుతున్నాయి. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి శుద్ధి చేయని బయో మెడికల్ వ్యర్థాలు విడుదల కావడం లేదు. ఇతర వ్యర్థాల మిశ్రమంతో బయో వేస్ట్ విడుదల అవుతున్నాయి. 10,292 ఆరోగ్య సంరక్షణ కేంద్రాల నుంచి రోజుకు 26,316 కిలోల బయో మెడికల్ వేస్ట్ విడుదల అవుతోంది. ఇందులో 17,184 కిలోలు దహించలేని బయో మెడికల్ వేస్ట్ కాగా 9,132 కిలోలు ఆటో క్లేవ్ వ్యర్థాలు.

**ఈ-వేస్ట్**

కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు వంటి ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల వ్యర్థాలు కూడా గణనీయంగా పేరుకుపోతున్నాయి. రాష్ట్రంలో ఏటా 74,339 టన్నుల ఈ-వేస్ట్ విడుదలవుతోంది. 31 ఈ-వేస్ట్ కేంద్రాల్లో ఏటా 1,83,668 టన్నుల ఈ-వేస్ట్ శుద్ధి అవుతోంది. రాష్ట్రంలో రోజుకు 2,255 టన్నుల నిర్మాణ వ్యర్థాలు విడుదల అవుతున్నాయి. ఇందులో జీహెచ్‌ఎంసీ పరిధిలో 1,763 టన్నులు, మున్సిపాలిటీ, పంచాయతీల్లో 492 టన్నుల వ్యర్థాలు ఉన్నాయి. జీడిమెట్ల, ఫతుల్‌గూడ, శామీర్‌పేట, శంషాబాద్‌లో వ్యర్థాల శుద్ధి కేంద్రాలు ఉన్నాయి. ఏటా వీటి సామర్థ్యం 2 వేల టన్నులు. రాష్ట్రంలో 251 ప్లాస్టిక్ తయారీ కేంద్రాలు నమోదయ్యాయి. వీటి నుంచి రోజుకు 1,300 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాల విడుదల అవుతుండగా 900 టన్నులు మాత్రమే ప్రాసెస్ అవుతోంది.

## రాష్ట్ర ప్రభుత్వంపై ఎన్హెచ్ఆర్సీ సీరియస్

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): ఎస్ఎల్‌బీసీ సొరంగం ప్రమాద ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వంపై సీరియస్ అయింది. ప్రమాదంలో గల్లంతైన కార్మికులను ఇంతవరకూ ఎందుకు బయటకు తీయలేదంటూ ప్రశ్నించింది. కార్మికుల మృతదేహాల వెలికితీత విషయంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో స్పందించాలని, 4 వారాల్లో చర్యలు చేపట్టి నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణరావుకి ఆదేశాలు జారీ చేసింది. మానవ హక్కుల న్యాయవాది రామారావు ఇమ్మానేని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టిన కమిషన్ చర్యలు చేపట్టింది. మృతుల కుటుంబాలకు ఇంకా పరిహారం చెల్లించలేదని లాయర్ రామారావు ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని ఎల్ఎల్‌బీసీ సొరంగంలో గత ఫిబ్రవరి నెలలో ఘోర ప్రమాదం దేశవ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ ప్రమాద ఘటనలో చిక్కుకున్న 8 మంది కార్మికులు మృతి చెందారు. వారిలో రెండు మృతదేహాలు మాత్రమే వెలికి తీశారు. ఘటన జరిగిన నెల రోజుల తర్వాత రెండో డెడ్ బాడీ బయటకు తీసి పోస్ట్ మార్టం చేసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంకా ఆరుగురి మృతదేహాల ఆచూకీ లభించలేదు. ఘటన జరిగి 150 రోజులు అయినా ఇప్పటికీ కనీసం శవాలను ప్రభుత్వం కనిపెట్టలేకపోయింది. టన్నెల్ లోపల ప్రమాదకర పరిస్థితులు, భారీగా మట్టి పేరుకుపోవటం, నీటి ఊట ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడినట్లు గతంలో సంబంధిత అధికారి మీడియాకు తెలిపారు.

## సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. బీజేపీ ఫిర్యాదుతో రేవంత్ రెడ్డిపై నమోదు చేసిన కేసును శుక్రవారం హైకోర్టు కొట్టివేసింది. గతేడాది మే 4న జరిగిన కొత్తగూడెం సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అన్నారని దీని వల్ల బీజేపీ పరువుకు భంగం కలిగిందని గతంలో బీజేపీ నేత కాసం వెంకటేశ్వర్లు ఫిర్యాదు చేశారు. అయితే ప్రజాప్రతినిధుల కోర్టు విచారిస్తున్న కేసు కొట్టివేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారణ జరిపిన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం కేసును కొట్టివేసింది. కాగా గోపనపల్లి ప్రైవేట్ భూ వివాదం కేసులోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గత సోమవారం సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఈ కేసులో రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా ఎన్.పెద్దిరాజు దాఖలు చేసిన ట్రాన్స్ ఫర్ పిటిషన్ ను చీఫ్ జస్టిస్ బెంచ్ డిస్మిస్ చేసింది.

## కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ

హైదరాబాద్, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై కమిటీ ఏర్పాటు చేసింది. ఇరిగేషన్ సెక్రటరీ, న్యాయశాఖ సెక్రటరీ, జీఏడీ సెక్రటరీ సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేశారు. నివేదికను అధ్యయనం చేసి సారాంశాన్ని ఈనెల 4న కేబినెట్‌కు సమర్పించనున్నారు. కాగా, శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదికను రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. సంబంధిత నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు ఆయన అందజేశారు. శుక్రవారం ఆ నివేదిక సీఎంకు చేరింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు భేటీ అయ్యారు.

## జీహెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్
# పోస్టులకు పదోన్నతులు




మొదటి పేజీ తరువాయి

పోస్టులకు పదోన్నతులు కల్పించేందుకు అనుమతులిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుంది. అయితే పదోన్నతి పొందిన స్కూల్ అసిస్టెంట్‌లను అవసరమైన పాఠశాలల్లో నియమించాలనే షరతుతో ఈ పదోన్నతులు జరుగుతాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు గురువారం పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతుల ప్రక్రియకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేశారు. నేటి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుండగా, మొత్తం పది రోజుల్లో పూర్తవుతుంది. రీజనల్ జాయింట్ డైరెక్టర్లు(ఆర్జేడీలు), జిల్లా విద్యా శాఖాధికారులకు(డీఈఓలు) ఈ షెడ్యూల్‌ను కమ్యూనికేట్ చేయాలని, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పదోన్నతుల షెడ్యూల్ ఇదే**

- ఆగస్టు 2: గెజిటెడ్ హెడ్ మాస్టర్, స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కోసం ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఖాళీలను ఆన్‌లైన్‌లో సంబంధిత డీఈఓల వెబ్‌సైట్లలో ప్రదర్శిస్తారు. గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు పదోన్నతి కోసం స్కూల్ అసిస్టెంట్‌లు, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి కోసం సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్జీటీ)ల సీనియారిటీ జాబితాను ప్రదర్శిస్తారు.
- ఆగస్టు 3: ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ల తాత్కాలిక సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలు స్వీకరిస్తారు
- ఆగస్టు 4, 5: అభ్యంతరాల పరిష్కారం, తుది సీనియారిటీ జాబితాల విడుదల
- ఆగస్టు 6: పదోన్నతులకు స్కూల్ అసిస్టెంట్‌లు వెబ్ ఆప్షన్ల ఎంపిక
- ఆగస్టు 7: గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు స్కూల్ అసిస్టెంట్‌లకు పదోన్నతి ఉత్తర్వులు
- ఆగస్టు 8, 9 : గెజిటెడ్ హెడ్ మాస్టర్ పోస్టులకు పదోన్నతి ఉత్తర్వులు జారీ చేసిన తర్వాత స్కూల్ అసిస్టెంట్‌లు, ఆయా కేడర్లలోని ఖాళీల జాబితాను ప్రదర్శిస్తారు. సెకండరీ గ్రేడ్ టీచర్స్ సీనియారిటీ జాబితాలపై అభ్యంతరాలను స్వీకరించి, పరిష్కరిస్తారు. అనంతరం తుది జాబితాలను ప్రచురిస్తారు.
- ఆగస్టు 10: స్కూల్ అసిస్టెంట్‌లు, తత్సమాన కేడర్ల పదోన్నతి కోసం సెకండరీ గ్రేడ్ టీచర్స్ వెబ్ ఆప్షన్ల నమోదు
- ఆగస్టు 11: కలెక్టర్ ఆమోదం పొందిన తర్వాత సెకండరీ గ్రేడ్ టీచర్స్ పదోన్నతి ఉత్తర్వులు జారీ

**2వేల మంది టీచర్లకు ప్రమోషన్స్**

రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2,000 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు లభించనున్నాయి. గతేడాది సుమారు 1,500 మంది స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతి ఇచ్చారు. కానీ కొన్ని కారణాల వల్ల మల్టీజోన్-2లో మిగిలిపోయిన, పదవీ విరమణ వలన సుమారు 750 గెజిటెడ్ హెడ్ మాస్ట ర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్లు కల్పించి వీటిని భర్తీ చేయనున్నారు. అదేవిధంగా పదోన్నతులతో ఖాళీ అయ్యే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను ఎస్జీటీలతో భర్తీ చేస్తారు. డీఎస్సీ 2012 తర్వాత పీఈటీ, భాషా పండితులకు కూడా అప్ గ్రేడ్ చేయాల్సిన 800 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. వారికి కూడా పదోన్నతులు కల్పించనున్నారు. ఇలా దాదాపుగా 2 వేల మంది పదోన్నతులు పొందే అవకాశం ఉంది.

# యాదాద్రి పవర్ ప్లాంట్ పనులు వేగవంతం

నల్గొండ, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): అన్ని యూనిట్ల పనులను వేగవంతంగా పూర్తి చేసి వచ్చే జనవరి 26 నాటికి 4000 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి తెచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలం వీర్లపాలెం సమీపంలో నిర్మిస్తున్న యాదాద్రి పవర్ ప్లాంట్ ఉద్యోగులకు కల్పిస్తున్న ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ నిర్మాణ పనులకు శాసన మండల చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం యూనిట్- 1 ను ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాధనం వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్ణీత సమయానికి పవర్ ప్లాంట్ పూర్తయ్యేలా పనులు చేపడుతున్నట్లు



తెలిపారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వలన ప్లాంట్ నిర్మాణం పనులు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయని ఆరోపించారు. ప్రస్తుతం ప్రభుత్వంపై అధిక భారం పడుతున్నప్పటికీ ఎన్విరాన్మెంట్ క్లియరెన్స్ తీసుకోవడంతోపాటు పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. ఇప్పటికే రెండో యూనిట్ ఉత్పత్తి ప్రారంభం కాగా ప్రస్తుతం మొదటి యూనిట్ ప్రారంభించుకోవడం ఆనందంగా వ్యక్తం చేశారు. మిగిలిన యూనిట్లను కూడా పూర్తి చేసి జనవరి 26 నాటికి పూర్తి స్థాయి విద్యుత్తును అందించనున్నట్లు తెలిపారు. ఉద్యోగులు సిబ్బంది కోసం సకల సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ టౌన్షిప్ నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. వైటీపీఎస్ లోని ఉద్యోగులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలకు అత్యంత ఉన్నత ప్రమాణాలతో విద్య, వైద్యం అందించేందుకు పాఠశాల, వైద్యశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. యాదాద్రి పవర్ ప్లాంట్ తో పాటు పులిచింతలలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని అన్నారు.

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9న ఉపరాష్ట్రపతి ఎన్నికకు పోలింగ్, కౌంటింగ్ జరగనుంది. ఆ రోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోలింగ్, ఆ తరువాత ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఈ మేరకు ఈనెల 7వ తేదీన ఈసీ నోటిఫికేషన్ విడుదల చేయనుంది. భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి జులై 21న రాజీనామా చేసిన విషయం తెలిసిందే. వైద్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపిన లేఖలో ధన్‌ఖడ్ పేర్కొన్నారు. 2022 ఆగస్టు నెలలో ధన్‌ఖడ్ భారత 14వ ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, ఆయనకు ఇంకా రెండేళ్ల పదవీకాలం ఉన్నప్పటికీ వైద్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. దీంతో ఈసీ తాజాగా.. ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల చేసింది.

## మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే

హైదరాబాద్, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం వ్యాపార వర్గాలకే సేవలు చేస్తోందని కాంగ్రెస్ నేత మీనాక్షి నటరాజన్ మండిపడ్డారు. ఆదివారం సంగారెడ్డిలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, మోడీ ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే పని చేస్తోంది అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం, దేశంలో ప్రస్తుతం రెండు రకాల పాలన మోడల్స్ ఉన్నాయని పేర్కొన్నారు. ఒకటి తెలంగాణ మోడల్ కాగా, రెండవది విద్వేష పూరిత పాలన మోడల్. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయానికి దోహదపడుతున్నాయని, ఇవి రాహుల్ గాంధీ మోడల్‌కు నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. మీనాక్షి బీహార్ లో పేదల ఓట్లను తొలగిస్తున్నారంటూ ఆరోపించారు. "పేదల ఓటు హక్కును కాలరాసే ప్రయత్నం చేస్తున్నారు. పేదలు ఓటు వేయకూడదా?" అని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను మీనాక్షి అభినందించారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలు సామాజిక న్యాయానికి నిదర్శనమని ఆమె అన్నారు.

## 2023 జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ ప్రకటన

తెలంగాణ బ్యూరో, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): 2023 సంవత్సరానికి జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ ప్రకటించింది. అందులో తెలంగాణ చిత్రం బలగంకు సైతం అవార్డు దక్కింది. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు పాటకు గాను బెస్ట్ లిరిక్స్ అవార్డు దక్కింది. ఈ పాటను కాసర్ల శ్యామ్ రాయగా సింగర్ మంగ్లీ, రామ్ మిరియాల కలిసి పాడారు. శ్రోతలను ఎంతగానో మెప్పించిన ఈ పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. సినిమా విడుదలైన తరవాత ప్రతి ఒక్కరి నోటి నుండి ఇదే పాట వినిపించింది. పల్లెటూరి గొప్పదనాన్ని వివరిస్తూ ఉన్న లిరిక్స్‌కు ప్రజలు ఫిదా అయ్యారు. ఇక ఈ చిత్రానికి వేణు టిల్లు దర్శకత్వం వహించగా ప్రియదర్శి హీరోగా నటించారు. సినిమాలో ప్రియదర్శికి జోడీగా కావ్య హీరోయిన్‌గా నటించింది. తెలంగాణ బ్యాక్ డ్రాప్‌లో వచ్చిన ఈ సినిమా ప్రేక్షలను ఎంతగానో ఆకట్టుకుంది.

## గొర్రెల పంపిణీ పథకంలో వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు

మొదటి పేజీ తరువాయి

చేసింది. గొర్రెల పంపిణీ పథకంలో వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగినట్లు అధికారిక ప్రకటన చేసింది. గొర్రెల పంపిణీ పథకంలో వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయి. మాజీ ఓఎస్‌డీ కల్యాణ్ ఇంట్లో సోదాలు చేశాం. 200లకుపైగా బ్యాంక్ పాస్‌బుక్‌లు సీజ్ చేశాం. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్‌లోనూ ఈ బ్యాంక్ ఖాతాలను ఉపయోగించారు. 31సెల్‌ఫోన్లు, 20 సిమ్‌కార్డులు సీజ్ చేశాం. ఏడు జిల్లాల్లో రూ.253.93కోట్ల అక్రమాలు జరిగినట్లు కాగ్ నివేదికలో ఉంది. 33 జిల్లాల్లో రూ.వెయ్యి కోట్లకుపైగా అక్రమాలు జరిగాయి. లబ్ధిదారులకు వెళ్లాల్సిన నిధులను ప్రైవేట్ వ్యక్తులు తమ సొంతఖాతాల్లోకి మళ్లించారు అని తెలిపింది.

## బనకచర్ల ప్రాజెక్టుపై లోపాయికారీ ఒప్పందం..?

హైదరాబాద్, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): బనకచర్ల ప్రాజెక్టు విషయంలో ఏపీ సర్కార్ తో రేవంత్ రెడ్డి ప్రభుత్వం లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఈ ప్రాజెక్టు విషయంలో ఏపీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంటే దీన్ని అడ్డుకోవాల్సిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెదవులు మూసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ధ్వజమెత్తారు. శుక్రవారం తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడిన ఆయన ఏపీ ప్రభుత్వం బనకచర్ల కడతామంటే కదా నేను అడ్డుకునేది అని మొన్న రేవంత్ రెడ్డి ఢిల్లీలో చెప్పారు. కానీ ఇప్పుడు లోకేశ్ మాత్రం ఎవరు అడ్డొచ్చినా బనకచర్ల కట్టితీరుతామంటున్నారు. లోకేశ్ ఏ ధైర్యంతో బనకచర్లపై బరితెగించి మాట్లాడుతున్నారని హరీశ్ రావు ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి గురదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు దూడూబసవన్నలుగా తలూపడం వల్లే లోకేశ్ ఆ రకంగా మాట్లాడుతున్నారన్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వం తమ చేతుల్లో ఉందనే ధైర్యంతోనే లోకేశ్ ఈ తరహా మాట్లాడుతున్నారు. ఓ వైపు లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టితీరుతామని మాట్లాడుతుంటే ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి లోపాయికారి ఒప్పందం అర్థం అవుతున్నదన్నారు. గోదావరి-బనకచర్ల ఎజెండాలో ఉంటే మేము మీటింగ్ కే రామని సీఎస్ లేఖ రాస్తే ముఖ్యమంత్రి రాత్రికి రాత్రే ఢిల్లీ వెళ్లి సమావేశంలో పాల్గొని కమిటీ ఏర్పాటుకు ఒప్పుకున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి, బీజేపీ సహకరించడం వల్లే ఏపీ ఈ అంశంలో ముందుకెళుతోందన్నారు.

## ఫాల్కన్ కుంభకోణం కేసులో కీలక పరిణామం



హైదరాబాద్, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): మల్టీలెవెల్ మార్కెటింగ్ స్కీమ్‌లతో అమాయకుల నుంచి సంస్థ డిపాజిట్ చేయించుకుని కోట్లు కొల్లగొట్టిన ఫాల్కన్ కుంభకోణం రాష్ట్రంలో సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. సంస్థకు చెందిన ఆస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జప్తు చేసింది. రూ.18.14 కోట్ల విలువైన 12 స్థిరాస్తులను అటాచ్ చేసినట్లు శుక్రవారం ఈడీ అధికారులు ప్రకటన విడుదల చేశారు. ఎఫ్ఐడీ చైర్మన్ అమర్‌దీప్‌కుమార్ నేతృత్వంలోని కంపెనీ రూ.792 కోట్లు మోసం చేసినట్లు ఈడీ గుర్తించింది. మోసపూరిత పొందిన నిధులతో కొనుగోలు చేసిన ప్రైవేట్ జెట్ హాకర్ 800 ఏను ఈడీ గతంలో స్వాధీనం చేసుకుంది. కాగా, ఇన్వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట మెస్సర్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు అమర్‌దీప్ కుమార్‌పై ఈడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. అధిక లాభాల ఆశ చూపించి 7,056 మంది నుంచి సుమారు రూ. 4,215 కోట్లు వసూలు చేసినట్లు ఫాల్కన్ సంస్థపై ఆరోపణలు ఉన్నాయి. 4065 మంది బాధితులకు రూ.792 కోట్లు చెల్లించకుండా మోసం చేసినట్లు అధికారులు గుర్తించారు.

## రామప్ప నుండి లక్నవరం వరకు నీటి కాలువ

**రెండు పంటలకు సాగునీరు అందిస్తాం**

**రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ (సీతక్క)**




గోవిందరావుపేట, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని రైతుల కోసం సాగునీటి వనరుల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు. శుక్రవారం గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులోని నీటిని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి లతో కలిసి పంట కాలువలకు విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రామప్ప నుండి లక్నవరం వరకు నీటి కాలువను ఏర్పాటు చేస్తామని, దీని ద్వారా రైతులకు ఏడాదిలో రెండు పంటలకు నీరు అందించే అవకాశం ఏర్పడుతుందని వెల్లడించారు. మన పూర్వీకులు, ముఖ్యంగా కాకతీయులు ఊరిని అభివృద్ధి చేసేందుకు చెరువులను తవ్వించి సాగునీరు, తాగునీరు అందించేవారు వారి ఆచారాలను అనుసరించి, గ్రామీణాభివృద్ధిని ఊహించుకోగలిగే ప్రణాళికలతో పని చేస్తున్నామని, చెరువుల్లో నీరు ఉంటే ఊరు పచ్చగా మారుతుందనీ, అదే స్ఫూర్తితో రైతులకు నీటి కొరత లేకుండా పనిచేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని రంగాల్లో కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలి

**మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించిన కలెక్టర్**





ములుగు జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శుక్రవారం ములుగు మండలం లోని దేవగిరిపట్నం మైనార్టీ రెసిడెన్షియల్ హాస్టల్‌ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సందర్శించారు. మైనారిటీ గురుకుల పాఠశాలను సందర్శించిన కలెక్టర్ వంటగది, సరుకుల గదిని, విద్యార్థులు నిద్రించే గదులను తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించారు. ప్రభుత్వం ఇచ్చిన కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్య పరమైన జాగ్రత్తలు ప్రతీ విద్యార్థి పాటించాలని అన్నారు. స్టడీ అవర్స్ లో ఉన్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి విద్యార్థులను ఇంగ్లీష్ కు సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరైన ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా, నాణ్యతతో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శుక్రవారం ములుగు మండలం జగ్గన్నపేట గ్రామంలోని చిన్న గుంటూరు పల్లిలో, అన్నంపల్లిలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా చూడాలని, ప్రతి ఇంటి నిర్మాణాన్ని నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, అవసరమైన మౌలిక సదుపాయాలు (విద్యుత్, నీరు, రోడ్లు) అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇసుక ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ, తగిన మార్గదర్శకాలను పాటిస్తేనే లక్ష్యాన్ని సకాలంలో చేరగలమని తెలిపారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే లబ్ధిదారులు గృహ ప్రవేశం చేయగల పరిస్థితులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి ఓ రామకృష్ణ, హౌసింగ్ ఏ ఈ, పంచాయితి కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పరామర్శ



గోరికొత్తపల్లి, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ఇటీవల జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక కార్యకర్త కీ.శే రఘుశాల మల్లయ్య ఇంటికి వెళ్ళి వారి చిత్రపటం వద్ద నివాళులార్పించి, వారి కుటుంబ సభ్యులను తన ప్రగాఢ సానుభూతి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తెలియచేశారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు పోలీస్వా లేక... కాంగ్రెస్ కార్యకర్తవా...?



**నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తావా**

**మహిళా అని చూడకుండా బూతులు తిడుతావా...?**

**అవినీతి కమీషనర్ ని ట్రాన్స్ఫర్ చేయిస్తే విధులోకి తీసుకోవడం దేనికి సంకేతం**

**బోరు పీకి పక్కకి వేయడం రైతుని రోడ్డు మీద పడేసినట్టే**

**బర్రెలతో నిరసన తెలిపిన రైతుకి న్యాయం చేయాలి**

**రైతుకు అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**

భూపాలపల్లి, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): నువ్వు పోలీస్వా లేక... కాంగ్రెస్ కార్యకర్తవా...? రైతుకి అన్యాయం చేసినందుకు నిరసన తెలిపితే అరెస్ట్ చేస్తావా...? మహిళా అని చూడకుండా బూతులు తిడుతావా...? అవినీతి పరుడని మున్సిపల్ కమీషనర్ ని ట్రాన్స్ఫర్ చేయిస్తే....? తిరిగి విధులోకి తీసుకోవడం దేనికి సంకేతం.... బోరు పీకి పక్కకి వేయడం..!రైతుని రోడ్డు మీద పడేసినట్టే...! రైతు ఓదెలుకి న్యాయం చేయాలి.

భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూరునగర్ నందు గత 30 ఏండ్లుగా బర్ల ఫామ్ పెట్టుకుని, పాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్న కూరాకుల ఓదెలు - లలిత ల బర్ల ఫామ్ ని కూల్చి వేయగా గురువారం ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బర్లను తోలి నిరసన తెలిపిన రైతు ఓదెలు ఈ రోజు వారి ఇంటి వద్ద చేస్తున్న నిరసన కార్యక్రమానికి భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మద్దతు తెలుపుతూ వారికీ సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ

కూరకుల ఓదెలు యొక్క పశువుల కొట్టాన్ని చాలా దుర్మార్గంగా,ఈ రాష్ట్రంలో చట్టమే లేదన్నట్లు,నేను చెప్పేదే చట్టం అన్నట్లు కూలగొట్టడం జరిగింది. నిన్న పోలీసు, మున్సిపల్ అధికారులు ఇంత విచ్చల వీడి అధికారం ఎక్కడి నుండి వచ్చిందో అర్థం కావడం లేదు. పోలీసు అధికారులు చట్టాన్ని కాపాడాలి కానీ భూపాలపల్లి లో ఒక్కరి మోచేతి నీళ్ళు తాగడం సరికాదు.

ఇదే కాదు భూపాలపల్లి లో చాలా జరుగుతున్నాయి. ఎస్పీ జిల్లా హెడ్ క్వార్టర్లోనే ఉన్నారు. కూకటి వెళ్ళ దూరంలో ఇంత దుర్మార్గం జరుగుతుంటే ఐపీస్ అధికారి ఏమి చేస్తున్నారు అని ప్రశ్నించారు. ఈ రోజు బాధితులు చెప్తున్నారు ఇక్కడుండేటట్టువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆయన ఎమ్మెల్యే కార్యకర్తగా పనిచేయాలనుకుంటే యూనిఫాం తీసి చేయాలని, లేదంటే ఖాకీ డ్రెస్ వేసుకుంటే సీఐగా వ్యవహరించాలని చెప్తున్నారు. ఈ సందర్భంగా సీఐకి ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్న మీరు చిన్న వయసు వారు,మీకు ఇంకా చాలా కెరీర్ ఉంది. ఎమ్మెల్యేకి అనుచరుడిగా పనిచేయడం చాలా బాధాకరం, ఎమ్మెల్యే ఏది చెపితే అది చేయడం సరియైన పద్ధతి కాదు. ఈ స్కూల్ కి భూమి దానం చేసినటువంటి మోహినోద్దీన్ ఈ స్కూల్ బాట కోసం ఆనాడే 12 ఫీట్స్ రోడ్డు ఇవ్వడం జరిగింది. వేసుకుంటే అందులో వేసుకో రోడ్డు. ప్రైవేట్ ప్రాపర్టీలో దౌర్జన్యంగా రోడ్డు వేయడానికి మీకు ఎవరిచ్చారు అధికారం. ఇక్కడ ఉన్న ఎకరం భూమి యొక్క ప్రవేట్ వ్యక్తులకు లాభం చేయడం కొరకు దుర్మార్గంగా రోడ్డు వేయడం ఏంటి. ఈ ల్యాండ్ లో ఎమ్మెల్యేకు వాటా ఉందా ఆయన కార్యకర్తలు కావటం ఉందా లేక పోలీస్ అధికారులకు ఉందా, రెవెన్యూ అధికారులకు వాటా ఉందా,లేక మున్సిపల్ అధికారులకు వాటా ఉందా అని ప్రశ్నించారు. అమాయకులైనటువంటి నోరులేనటువంటి వ్యక్తులను ఎంత ఘోరంగా ఇబ్బంది పెట్టడం ఏదైతే ఉందో మంచి పద్ధతి కాదు. వారు అనుకుంటూ ఉండవచ్చు అధికారం శాశ్వతంగా ఉంటుంది, సీఐగా ఎప్పటికి ఉంటామని మేం చెప్తా ఉన్నాం ఇలాంటి దుర్మార్గాలు చేస్తే మాత్రం ఖచ్చితంగా ఎవరికైతే అన్యాయం చేస్తారో వారి పక్షాన మేము ఉంటాం వారికి అండగా ఉంటాం వారి మీద చొట్ట పరంగా న్యాయపరంగా చేయాల్సినటువంటి న్యాయం చేస్తాం అందుకు కావాల్సిన ప్రోసిడింగ్స్ మా పార్టీ తరపున టేక్ ఆఫ్ చేస్తాం. ఎవరిచ్చారండి వీళ్ళకి ఈ అధికారం పట్టా ల్యాండ్లో ప్రవేట్ ప్రవర్తిలో రోడ్డు వేసే అధికారం ఎవరిచ్చారు అని ప్రశ్నించారు.

ఎవరైతే రైతు యొక్క పశువుల కొట్టం కొలగొట్టారు వారు ఆవేదన వ్యక్తం చేస్తూ నాకు న్యాయం చేయాలంటూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులోకి బర్లను తోలి నిరసన చేస్తే వారిని అరెస్టు చేసి రాత్రి 12 గంటలకు వదిలిపెట్టడం దేనికి సంకేతం అని ప్రశ్నించారు.

మున్సిపల్ అధికారులను హెచ్చరిస్తున్నాను తక్షణమే వారి యొక్క బర్ల షెడ్డును నిర్మించి వారికి అండగా ఉండకపోతే కబడ్దార్ మేం తప్పకుండా ఇది ఎండింగ్ అయ్యేవరకు వారికి న్యాయం జరిగే వరకూ వారి పక్షాన పోరాడుతామని తెలియజేస్తున్నాం. చట్టం ఒకరు చుట్టం ఇంకొకరికి వేరే అనే పద్ధతిలో ఉద్యోగం చేస్తున్నారు.

ఈరోజు ఉండేటటువంటి సర్కిల్ ఇన్స్పెక్టర్ గారికి చెప్తా ఉన్నాం. మీరు చేయాలనుకుంటే నిజాయితీకి నిష్పక్షపాతంగా ఉద్యోగం చేయండి లేదా మీరు ఇక్కడి నుంచి వెళ్ళిపోతే బాగుంటుంది, అంతేగాని ఇంత దుర్మార్గంగా ఎమ్మెల్యే చెప్తే చేస్తానంటే మాత్రం చూస్తూ ఊరుకోం. జిల్లా కలెక్టర్ కి ఒక విజ్ఞప్తి ఈరోజు మొదలు పక్షాన కోరేది ఏమిటంటే ఈ మున్సిపల్ కౌన్సిలర్కి ఇంత విస్తృతమైన అధికారాలు ఎవరు ఇచ్చారు. ఈ మున్సిపల్ కమిషనర్ను నేను గతంలో శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఇతనిపై అవినీతి ఆరోపణలు డిజిల్ అక్రమంగా తీసుకోవడం, చేయని పనులు చేసినట్టుగా బిల్లులు పెట్టుకోవడం, డబ్బులు డ్రా చేస్తున్న సందర్భంగా మున్సిపాలిటీ ఆ రోజు సరెండర్ చేయడం జరిగింది. ఆరోజు సరెండర్ చేస్తే ఉద్యోగంలో ఇబ్బందులు వస్తాయి అని రిక్వెస్ట్ చేసుకుని లాంగ్ లీవ్ పెట్టి ట్రాన్స్ఫర్ అయి వెళ్లిపోయిన వ్యక్తిని మళ్లీ ప్రభుత్వ మారగానే ఈ అవినీతి అధికారిని తీసుకొచ్చి ఇక్కడ పెట్టడంలో అంతర్యం ఏమిటని అర్థం కావడం లేదు. అంటే ఆరోజు అవినీతిపరుడుగా అధికారి మరి ఈరోజు అవినీతిలో వాటా ఇస్తానని అధికార యంత్రంగానికి చెప్పిండా, లేక ఇక్కడ ఉన్నటువంటి నాయకుని ప్రసన్నం చేసుకొని ఈ పోస్టింగ్ తీసుకున్నారో తెలియదు కానీ ఈ రోజు ఆయన వచ్చిన తర్వాత అవినీతి విలయ తాండవం చేస్తుంది. మున్సిపాలిటీలో ఎక్కడా కూడా చెత్త తీసిన దాఖలలు లేవు, ఎక్కడా కూడా పారిశుధ్య పనులు జరగడం లేదు, కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేవారు లేరు. మున్సిపల్ కౌన్సిల్ పదవి అయిన తర్వాత కమిషనర్ యొక్క పద్ధతి ఇష్టారాజ్యంగా నిర్వహిస్తున్నాడు. మీ ముందే మేము ఫోన్ చేస్తున్న లిఫ్ట్ చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ఈ రోజు ఓదెలుకి జరిగిన అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపల్ కమిషనర్ ని సస్పెండ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ, అటవీ భూ సమస్యలపై సమన్వయంతో పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో కాటారం, మల్హార్, మహా ముత్తారాం, మహాదేవపూర్ మండలాలలో నెలకొన్న రెవెన్యూ, అటవీ శాఖల భూ సమస్యలపై రెవెన్యూ, అటవీశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో అటవీ, రెవెన్యూ భూముల సమస్యల పరిష్కారానికి సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, అటవీ శాఖల మధ్య సమన్వయం వల్ల భూముల వివాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యను పరిష్కరించేందుకు ఇరువురు శాఖల అధికారులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మండలానికి చెందిన వివాదాస్పద భూముల వివరాలను సమగ్రంగా విశ్లేషించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే స్థలాన్ని సందర్శించి భౌగోళిక పరంగా పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఎప్డిఓ సందీప్ రెడ్డి, ఆయా మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై ఆశీర్వదించిన బడే నాగజ్యోతి



ఏటూరునాగారం, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని మండల వాస్తవ్యులు తాటి సుధాకర్ గౌడ్- మదనక్క ల పుత్రుడు నవీన్ గౌడ్- హరిప్రియ ల వివాహ మహోత్స వ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించచారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు కాజా పాషా, సప్పిడి రాంనర్సయ్య, మాదరి రామయ్య, వావిలాల రాంబాబు, బట్టు రమేష్, గండేపల్లి నరసయ్య, కాళ్ళ రామకృష్ణ, మాదరి చంద్రమౌళి, పెంచికల లక్ష్మీనారాయణ, మాదరి రాంబాబు, కొండాయి చిన్ని, మెరుగు వెంకటేశ్వర్లు, పాలకుర్తి శ్రీనివాస్, పాయం రాకేష్, మాదరి చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా సిల్వర్ మెడల్ స్వీకరించనున్న జిల్లా కలెక్టర్

మహబూబాబాద్ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): 2024 ,జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ కార్యక్రమం లో భాగంగా 1: మొదటి త్రైమాసికంలో ANC కోసం నమోదు చేసుకున్న గర్భిణీ స్త్రీల శాతం 100%.

2: బ్లాక్‌లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే డయాబెటిస్ కోసం పరీక్షించబడిన వ్యక్తుల శాతం 100%

3: బ్లాక్‌లో లక్ష్యంగా ఉన్న జనాభాతో పోలిస్తే రక్తపోటు కోసం పరీక్షించబడిన వ్యక్తుల శాతం 100%4: ఐసిడిఎస్ కార్యక్రమం కింద క్రమం తప్పకుండా అనుబంధ పోషకాహారం తీసుకుంటున్న గర్భిణీ స్త్రీల శాతం, ఆరోగ్య కార్డుల శాతం 6: బ్లాక్ మొత్తం SHGలకు వ్యతిరేకంగా రివాల్వింగ్ ఫండ్ పొందిన SHGల శాతం, అగ్రికల్చర్ థీమ్స్, సోషల్ డెవలప్మెంట్ థీమ్స్ లలో జిల్లాలోని గంగారం మండలం ఆరు పారామీటర్లలో ఉత్తమ ప్రతిభ కనబరచి 5 సంతృప్తమైన సూచికలను సాదించినందులకు గాను రాష్ట్ర స్థాయిలో నీతి ఆయోగ్ సంస్థ సిల్వర్ మెడల్ ప్రకటించింది, అందుకుగాను తెలంగాణ గవర్నర్ అధ్యక్షతన సంపూర్ణ అభియాన్ సమ్మన్ సమరోహ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఆగష్టు 2 వ తేదీ సాయంత్రం 4 గంటలకు హైదరాబాద్ లోని రాజ్ భవన్ లోని ప్రజా దర్బార్ హాల్ లో జరుగే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొని అట్టి అవార్డును స్వీకరిస్తారు.

## సదరం సర్టిఫికెట్ల కొరకు వచ్చే సౌకర్యాలు కల్పించాలి

జనగామ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్న సదరం విభాగాన్ని సంబంధిత వైద్యాధికారులతో సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. హాస్పిటల్ ను నిత్యం పరిశుభ్రంగా ఉంచాలన్నారు పేషెంట్లకు ఇబ్బందులు కలగరాదన్నారు. వైద్య అధికారులు పర్యవేక్షిస్తూ పేషెంట్లకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో దివ్యాంగుల కొరకు ఏర్పాటు చేసిన సదరం విభాగాన్ని పరిశీలించారు. సదరం యుడిఐడి పొందేందుకు వచ్చే దివ్యాంగులకు తగిన సౌకర్యాలు కల్పించాలని, అందుకు తగిన పనులు చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. దివ్యాంగులు సులభతరంగా పరీక్షలు నిర్వహించుకునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మెడికల్ కళాశాల పర్యవేక్షకులు రాజలింగం గోపాల్ రావు డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తికి చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ





జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు శరవేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం గణపురం మండలంలో ఎస్సి కాలనీ, బుర్రకాయలగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ ప్రగతిని ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘం ఎరువుల దుకాణం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆరోగ్య కేంద్రాలను, తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులతో ముకాముఖి మాట్లాడారు. నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా నాణ్యత పాటిస్తూ వేగంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. లబ్ధిదారులకు నిర్మాణ పద్ధతులపై అవగాహన కల్పించి, అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చే దిశగా సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటి నిర్మాణం పూర్తి చేసి లబ్ధిదారులు వీలైనంత తొందరగా గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సత్వరం పనులు పూర్తి అయ్యేలా పని చేస్తేనే లక్ష్యాన్ని సాధించగలమన్నారు. గణపురం మండలంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని గృహ నిర్మాణ శాఖ పిడిని అడిగి తెలుసుకున్నారు. ఇసుక ఎక్కడి నుండి తెస్తున్నారని అడిగి తెలుసుకుని ఇసుక ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాల్వపల్లి నుండి ఇసుక తెస్తున్నట్లు పిడి తెలిపారు. అనంతరం ప్రాథమిక పశు వైద్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. పశువుల చికిత్స కు వచ్చిన రైతులతో వైద్యసేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. మందులు స్టాకు ఉంచాలని, పశువులు వ్యాధులకు గురికాకుండా టీకాలు వేయాలని సూచించారు. పశు సంపదను కాపాడుకోవాలని తెలిపారు. అవసరమైన మందుల కొరకు ప్రతిపాదనలు ఇవ్వాలని పశు సంవర్ధక శాఖ డిడిని సూచించారు. ఈ సందర్భంగా గొర్రెల వైద్య సేవలకు వచ్చిన రైతు జిల్లా కాలెక్టర్ కు గొర్రె పిల్లను బహుకరించారు. వ్యాధులతో బాధ పడే ప్రజలు వైద్యుల సలహాలు, సూచనలతో మేరకు క్రమం తప్పక మందులు వాడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. శుక్రవారం గణపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సేవలకు వచ్చిన ప్రజలతో సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీ పేరేంటి అని గట్టయ్యను అడిగి తెలుసుకుని ఏమి సమస్య ఉంది, వైద్యులు మంచిగా చూశారా లేదా మందులు ఇచ్చారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం లక్ష్మీ అనే మహిళతో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ తేలు కుట్టినందున వైద్య సేవలకు వచ్చానని తెలుపగా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ తయారు చేయాలని సూచించారు. ఓపి రిజిస్టర్, స్టోర్ రూమును పరిశీలించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘం ఎరువుల విక్రయ కేంద్రాన్ని తనిఖీ చేసి ఎరువుల నిల్వలు పరిశీలించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతులు అవసరం మేర తీసుకోవాలని సూచించారు. ధరల పట్టిక, స్టాకు రిజిస్టర్ పరిశీలించారు. ఈ రోజు ఇప్పటి వరకు ఎంత మంది రైతులు యూరియా తీసుకున్నారని వివరాలు అడుగగా 13 మంది రైతులకు 30 బస్తాలు యూరియా ఇచ్చామని తెలిపారు. ఎరువులు, విత్తన దుకాణాలను నిత్యం పర్యవేక్షణ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయంలో భూ భారతి దరఖాస్తులు, స్టోర్ రూములను పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు భూ భారతి దరఖాస్తులు. పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ ను ఆదేశించారు. నోటీసు లు జారీ, విచారణ ప్రక్రియ, దరఖాస్తులు తిరస్కరణ తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తిరస్కరించిన దరఖాస్తు దారులకు కారణాలు తెలియచేయాలని తెలిపారు. తహసీల్దార్ కార్యాలయ సందర్శనలో కార్యాలయానికి వచ్చిన వయోవృద్ధునితో ఏ సమస్య కొరకు వచ్చారని అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి బాబూరావు, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, ఎంపిడిఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటు పనులను వేగవంతం చేయండి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో సిటీ స్కాన్ పరికరం ఏర్పాటుకు చేపట్టిన పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమయానుకూలంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిటీ స్కాన్ పరికరం ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు పనుల్లో ఆలస్యం లేకుండా, సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సిటీ స్కాన్ యంత్రం ఏర్పాటుతో ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆసుపత్రి పర్యవేక్షకులు డా నవీన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు చెల్లింపు తేదీని పెంచాలని విసికి వినతి



హనుమకొండ కేయు, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): పరిశోధక విద్యార్థుల రెన్యువల్ ఫీజు చెల్లింపు తేదీని పొడగించాలని కోరుతూ విసి కే.ప్రతాపరెడ్డికి రీసెర్చ్ స్కాలర్స్ నేతలు వినతిపత్రం అందజేశారు. రెన్యువల్ ఫీజును తగ్గించాలని ఇప్పటికే చాలాసార్లు విన్నవించిన దానిపై ఇంకా ఎలాంటి స్పష్టత తీసుకోకపోవడంతో పరిశోధక విద్యార్థులు గందరగోళానికి గురవుతున్నారని, ఫీజును తగ్గిస్తామని హామీ ఇస్తున్నప్పటికీ దానిని మాత్రం అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని, ఈసీ సమావేశం నిర్వహించి వెంటనే ఫీజు తగ్గింపు పై నిర్ణయం తీసుకోవాలని, రెన్యువల్ ఫీజు చెల్లింపు గడువును పెంచాలని వినతి పత్రంలో కోరారు. వీసిని కలిసిన వారిలో రీసెర్చ్ స్కాలర్స్ నేతలు డి.తిరుపతి, రేగుల నరేష్, పోతర్ల మహేష్ లు పాల్గొన్నారు.

# ఇగ్నో ప్రవేశాల దరఖాస్తుకు ఆగస్టు 15 వరకు గడువు

తెలంగాణ బ్యూరో, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీలో జూలై -2025 సెషన్ కి సంభందించిన వివిధ మాస్టర్, డిగ్రీ, పి.జి డిప్లొమా, డిప్లొమా మరియు సర్టిఫికెట్ ప్రోగ్రాములకు దరఖాస్తులు చివరి తేదీ ఈ నెల 15 వరకు ఉందని లాల్ బహదూర్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్.అరుణా డి. హెచ్. రావు మరియు స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ యస్.వి.రమణా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇగ్నోలోని పలు ప్రోగ్రాములతో పలు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, దేశంలో %చీ×=ఖీ% ర్యాంకింగ్స్ లో అత్యుత్తమ ర్యాంకింగ్ తో అత్యుత్తమ ఓపెన్ యూనివర్సిటీ కేటగిరిలో మొదటి ర్యాంకులో నిలిచిందని ఇగ్నో హైదరాబాద్ ప్రాంతీయ కేంద్రం సీనియర్ డైరెక్టర్ డాక్టర్ కే.రమేష్ మరియు డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ రాజు బొల్లా పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ లతో పాటుగా డిమాండ్ ఉన్న సర్టిఫికెట్ ఇన్ పౌల్ట్రీ ఫార్మింగ్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా ఇన్ రూరల్ డెవలప్మెంట్, డిప్లొమా ఇన్ న్యూట్రిషన్ అండ్ హెల్త్ ఎడ్యుకేషన్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్ ఇన్ జియో ఇన్ఫర్మాటిక్స్, ఎంబిఏ, ఎంసీఏ లాంటి ఇతర ప్రోగ్రాంలు అందుబాటులో ఉన్నాయని, పూర్తి వివరాలకు మరియు దరఖాస్తు కోసం అభ్యర్థులుహౌఔషఒ.అస్త్రఅశీబ.ఖఒ.అఅ%ద్వారా ఆన్ లైన్ లో ప్రవేశాలు తీసుకోవాలని కోరారు.

# ఆరేపల్లి జెడ్ పి హెచ్ఎస్ పాఠశాల కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



వరంగల్ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): వరంగల్ నగరంలోని ఆరేపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు రిజిస్టర్ లను , అన్ని తరగతి గదులను, పాఠశాల ఆవరణను పరిశీలించి ఆవరణలో కలుపు పిచ్చి మొక్కలు ఉండడం పట్ల ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అనుమతి లేకుండా విధులకు గైరాజరైన వాచ్ మెన్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించారు. విద్యార్థుల చేత హిందీ, ఇంగ్లీష్ పుస్తకాలను చదివించి పఠన సామర్థ్యాన్ని పరిశీలించి, ఇష్టపడి చదివి పాఠశాలకు మంచిపేరు తేవాలని సూచించారు. యూనిఫామ్స్ నోట్ బుక్స్ వచ్చాయని అంటూ వాకాబు చేశారు. పదవ తరగతి విద్యార్థి యూనిఫామ్ వేసుకోకుండా ఉండడం గమనించిన కలెక్టర్ సంబంధిత ఉపాధ్యాయుని యూనిఫామ్ లేనిది అనుమతించకూడదని తెలుపుతూ విద్యార్థి తల్లిదండ్రులతో చరవాణిలో మాట్లాడి యూనిఫామ్ యొక్క ప్రాముఖ్యత ను గురించి కలెక్టర్ వివరించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, టాయిలెట్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిశుభ్రకరమైన వాతావరణ ఉండేలా చూసుకోవాలని అధ్యాపకులను ఆదేశించారు. కలెక్టర్ వెంట స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ఇక్బాల్, ప్రధానోపాధ్యాయులు వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

జనగామ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): పబ్లిక్ స్కూల్ లో ప్రవేశానికి ఎస్.టి. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి. 2025-26 సంవత్సరానికి గాను హనుమకొండ జిల్లా గిరిజనాభివృద్ధి కార్యాలయము ద్వారా ముగ్గురు బాలురు ముగ్గురు బాలికలను ఇంగ్లీష్ మీడియం ఒకటవ తరగతిలో ప్రవేశం కొరకు లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేయనున్నందున అర్హత కలిగిన బాలబాలికలు దరఖాస్తు చేసుకోవాలని ఏటూరు నాగారం లోని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా కోరారు. హైదరాబాదులోని బేగంపేట, రామంతపూర్ లలో ఉన్న పబ్లిక్ స్కూల్ లో ఒకటో తరగతి ప్రవేశం కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుల కొరకు సంబంధిత ధ్రువీకరణ పత్రములతో జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయము , హనుమకొండ, జనగామ అంబేద్కర్ భవనం ఎదురుగా అశోక కాలనీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని దరఖాస్తులు లభిస్తాయి అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 8వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు సమర్పించాలన్నారు. దరఖాస్తు చేసుకునే బాల బాలికలు తేదీ 01.06.2018 నుండి తేదీ 31- 05- 2019 సంవత్సరంల మధ్య జన్మించి ఉండాలన్నారు. పుట్టిన తేదీ ధ్రువీకరణ పత్రము మున్సిపల్ కార్పొరేషన్ నుండి కానీ తాసిల్దార్ కార్యాలయం నుండి కానీ మీ.సేవ నుండి పొందినవి జతపరచాలన్నారు. అదేవిధంగా కుల దృవీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం లు గెస్ట్ అధికారి చే అటేస్టేషన్ చేయించి జత చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతం వారు ఒక లక్ష యాభై వేలు ఆదాయం కలిగి ఉండాలని అలాగే పట్టణ ప్రాంతం వారు రెండు లక్షలు మించకుండా ఆదాయం కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులుగా పేర్కొన్నారు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, జతపరుస్తూ ప్రస్తుత పాస్ ఫోటో దరఖాస్తు పై అంటించాలన్నారు. ఆసక్తి కలిగిన వారు లక్కీ డీప్ లో పాల్గొనేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు వారి సొంత ఖర్చులతో హాజరుకావాలని తెలియజేసారు.

# ప్రజల ఆరోగ్యం, విద్యార్థుల విద్యపై అధికారులు దృష్టి పెట్టాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో





మహబూబాబాద్ జిల్లా,ఆగష్ట్ 01 (తీన్మార్ న్యూస్): శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో చిన్నగూడూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రికార్డులను, సిబ్బంది హాజరు వివరాలను, క్షేత్రస్థాయిలో ఆరోగ్య సర్వే, నివేదికల రిజిస్టర్లను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా సెంటర్ పరిధిలోని సిబ్బంది ప్రతిరోజూ ప్రతి ఇంటికి తిరుగుతూ ఆరోగ్య సర్వే నిర్వహించి, వారి యొక్క వివరాలను సేకరించాలని అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలను నిర్వహించాలని సీజన్కు అనుగుణంగా మందులను సిద్ధంగా ఉంచుకోవాలని ఎలాంటి ప్రతికూల పరిస్థితులు నైనా ఎదుర్కోవడానికి వైద్య సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. ఇన్ పేషెంట్, ఔట్ పేషెంట్ వివరాల రిజిస్టర్ ను తనిఖీ చేసి చికిత్స పొందుతున్న వారితో స్వయంగా మాట్లాడారు. ప్రభుత్వం పేదలకు, సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, మాత శిశు మరణాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్యానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాలను షెడ్యూలు ప్రకారం నిర్వహించాలని సూచించారు. పి.హెచ్.సి ప్రతి పాటశాల, హాస్టళ్ళ లోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై అలెర్ట్ గా ఉండాలని అన్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న విద్యా, ఆహారం తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేషన్ న్యూట్రిషన్ లపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే జిల్లాలో ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షించి నివేదికలను కోరడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన డైట్ మెనూ ప్రకారం ప్రతి ఒక్కరికి పరిశుభ్రమమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.

హాస్పిటల్, పాఠశాల ఆవరణలలో క్రమం తప్పకుండా సానిటేషన్ నిర్వహిస్తూ ఉండాలని, సూచించారు. ప్రభుత్వ బడుల్లో గణనీయంగా విద్యార్థుల అడ్మిషన్లు, హాజరు శాతం పెరిగినందున అందుకు అనుగుణంగా వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని పాఠశాల ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల యొక్క సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేయాలని అన్నారు.

# పంచతత్వ పార్క్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





మహబూబ్ నగర్, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలోని క్రిస్టియన్ పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన పంచతత్వ పార్క్ ను మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నగరం సుందరీకరణ లో భాగంగా ఈ పార్కు ఏర్పాటు చేయడం జరిగిందని, నగరంలో మరికొన్ని పార్కులను ఏర్పాటు చేస్తామని గతంలో ఎన్నడూ లేనివిధంగా కనీవినీ ఎరుగని రీతిలో అద్భుతంగా మహబూబ్ నగర్ అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ పార్కు లో చిన్నారులకు మంచి కాలక్షేపం దొరుకుతుంది అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, సంజీవరెడ్డి, శరత్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్ఎస్ లో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు నిర్ణయం





### స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

హనుమకొండ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలోని సదుపాయాలు, వసతులను కల్పించి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీని ఇక్కడే తాత్కాలికంగా ప్రారంభించేందుకు నిర్ణయం తీసుకున్నామని స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. శుక్రవారం హనుమకొండలోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా మైదానాలను పరిశీలించి చేపట్టాల్సిన మరమ్మత్తులు, కల్పించాల్సిన సదుపాయాలను గురించి అధికారులకు సూచించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డి వై ఎస్ ఓ అశోక్ కుమార్ ను స్టేడియంలో వసతి సౌకర్యాలపై వివరించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహృదయంతో, వరంగల్ జిల్లా ప్రజలపై ఉన్న ప్రేమతో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ మంజూరు చేయాలనీ అడిగిన వెంటనే ఒప్పుకున్నారని తెలిపారు. అలాగే వెంటనే స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ తో త్వరితగతిన ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటు చేయాలని ఆదేశించారని పేర్కొన్నారు. ఈ ఆగస్టు నుండే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని , అలాగే జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు క్రికెట్ స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించినట్లు తెలిపారు. బిసిసిఐని సంప్రదించి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి నిధులు, అలాగే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అందులో భాగంగానే జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ని తాత్కాలికంగా ప్రారంభించడానికి ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. జేఎన్ఎస్ ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు, ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు, అవసరమైన మరమ్మత్తులకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చెయాలనీ స్పోర్ట్స్ అథారిటీ అధికారులను ఆదేశించారు. ఆగస్టు నెలలోనే స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ప్రారంభించడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, స్పోర్ట్స్ అథారిటీ, కుడా, మున్సిపల్ అధికారులు, నాయకులు, కోచ్‌లు పాల్గొన్నారు..

## ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలు

### ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడాలి

### రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క)



ములుగు, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే ఈనాటి మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు మండలం ఇంచర్ల గ్రామంలో ని ఏకో పార్కులో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఆర్ పి ఎఫ్ 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్, టీజీఎస్పి 5 వ బెటాలియన్ కమాండెంట్ సుబ్రమణ్యం, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ 25 వేల మొక్కలు నాటాలనే లక్ష్యంతో సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ములుగు జిల్లా పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతుందని పర్యాటక ప్రాంతం తో పాటు దట్టమైన అడవులు ఉండటం పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయని అన్నారు. ఈకో ప్రాంతంలో వాచ్ టవర్, వాక్ ఫాల్స్ ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విషయమని, అడవులను రక్షిస్తూనే పచ్చదనాన్ని కాపాడుకోవాలని సూచించారు. స్వచ్ఛమైన గాలి ద్వారా వారి ఆయుష్ పెరుగుతుందని, అడువులను కాపాడే విషయంలో తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ములుగు జిల్లాను అడవి జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు.

## సీజనల్ వ్యాధుల ముందస్తు నివారణ చర్యలు చేపట్టండి

### రైతులను ఇబ్బంది పెట్టొద్దు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): శుక్రవారం పెంబర్తి జిపి ఆవరణలో ఉన్న సబ్ సెంటర్ ని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి,సిబ్బంది రిజిస్టర్ ని మందుల నిలువలని పరిశీలించారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కింద ఉన్న లక్ష్యం ఎంత ఇప్పటివరకు ఎంతమంది స్క్రీనింగ్ చేశారు. ఎంతమందికి ఎక్స్రే రే లు చేశారు అని మెడికల్ ఆఫీసర్ ప్రవీణ్ ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ఓపి నమోదు అవుతుంది, ఇప్పటివరకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్య లాంటి కేసులను ఏమైనా గుర్తించారా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జనగాం పట్టణంలోని హాకా ఫార్మర్ సర్వీస్ సెంటర్, అగ్రోస్ రైతు సేవ కేంద్రం ఫర్టిలైజర్ షాపులను కలెక్టర్ తనిఖీ చేసి స్టాకు వివరాలను ఇప్పటివరకు జరిగిన అమ్మకాల వివరాలను షాప్ యజమాని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఉన్న ఎకరాలను బట్టి యూరియా అమ్మాలని అనవసరంగా ఎక్కువ మొత్తంలో యూరియాను అమ్మకూడదన్నారు. అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవని రైతులను ఇబ్బంది పెట్టొద్దని,ఏ రోజు ఎంతమంది రైతులకు అమ్ముతున్నారో స్పష్టంగా వివరాలను నమోదు చేయాలన్నారు. జనగామ పట్టణ సుందరీకరణ లో భాగంగా హైదరాబాద్ రోడ్డు వైపు జరుగుతున్న పలు అభివృద్ధి పనులను,అలాగే రెండో వార్డులో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి లబ్ధిదారులతో ఇసుక, మొరం తదితర అంశాలలో ఏమైన ఇబ్బంది ఎదురవుతుందా అని అడిగి తెలుసుకున్నారు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకుంటే ఖాతాల్లోకి నగదు జమ అవుతుందన్నారు.

## దేశంలో బెట్టింగ్ యాప్స్‌ను పూర్తిగా నిషేధించాలి

న్యూ ఢిల్లీ, ఆగష్టు 01 (తీన్మార్ న్యూస్): యువత ప్రాణాలను బలి తీసుకుంటున్న బెట్టింగ్ యాప్స్ పై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. బెట్టింగ్ యాప్స్ పై తెలంగాణలో ప్రభుత్వం సీరియస్ గా ఉంది. బెట్టింగ్ యాప్స్ విషయంలో కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు విచారణ జరుపుతున్నారు. మరోపక్క బెట్టింగ్ యాప్స్ కేసును %ాిమీూా% చట్ట కింద కేసునమోదు చేసిన ఈడి సైతం, ప్రమోట్ చేసిన సెలబ్రిటీలను విచారిస్తుంది. అయితే దేశంలో బెట్టింగ్ యాప్స్ ను పూర్తిగా నిషేధించాలని సుప్రీంకోర్టులో ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ పిల్ దాఖలు చేశారు. గత విచారణ సందర్భంగా కే ఏ పాల్ దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ జరిపిన జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అయితే కేంద్ర ప్రభుత్వం బెట్టింగ్ యాప్స్ పై సుప్రీంకోర్టులో ఎటువంటి దాఖలు చేయలేదు. దాంతో అసంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈసారి. కేంద్ర ప్రభుత్వంతో పాటు బెట్టింగ్ యాప్స్ లో ప్రతివాదులుగా ఉన్న రాష్ట్రాలకు, ఈడి, ట్రాయ్, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బెట్టింగ్ యాప్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు. రెండు వారాల్లో బెట్టింగ్ యాప్ లకు సంబంధించిన అంశాలపై కోర్టుకు రిప్లై ఇవ్వాలంటూ ధర్మాసనం ఆదేశించింది. ఈ కేసు తదుపరి విచారణలో ఆగస్టు 18వ తేదీకి వాయిదా వేసింది సుప్రీంకోర్టు ధర్మాసనం. బెట్టింగ్ యాప్స్ కేసులో పార్టీ పర్సన్ గా ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కే ఏ పాల్ తన వాదన వినిపించారు. ధూమపానం కంటే బెట్టింగ్ యాప్స్ మరింత ప్రమాదం అని, దేశంలో ఉన్న యువత బెట్టింగ్ యాప్స్ తో ప్రాణాలు బలి తీసుకుంటున్నారని కోర్టుకు విన్నవించారు పాల్. అంతేకాదు బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయకుండా సెలబ్రిటీలకు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. దేశంలో కొన్ని యాప్స్ ను ఇప్పటికే నిషేదించారని వాటిలాగే బెట్టింగ్ యాప్స్ ని కూడా నిషేధించాలని కోర్టుకు విన్నవించారు పాల్. ప్రతి వాదులు ఇచ్చే రిప్లై, అంశాలను పరిశీలించి తదుపరి విచారణ జరిగే ఆగస్టు 18 న ఉత్తర్వులు ఇస్తామని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది.

## జిల్లాలో యూరియా కొరత లేదు

### యూరియా పక్కదారి పట్టకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూరియా కొరత లేదని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార శాఖ మరియు సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో యూరియా నిల్వలు, సరఫరా, వినియోగ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని, పంటల సాగుకు అవసరమైనంత సరఫరా చేయడానికి పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేయడం వల్ల కృత్రిమంగా డిమాండ్ పెరిగినట్టు కనిపిస్తోందని, దీని వల్ల అయోమయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని వివరించారు. యూరియాను పంటల సాగుకు కాకుండా ఇతర అవసరాల కోసం మళ్లించరాదని, అలా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. యూరియా సరఫరాపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏ ఒక్కరు కూడా దుర్వినియోగానికి పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. యూరియా పంపిణీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి సప్లై ఆధార్ నెంబర్ ఆధారంగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. ఆధారాలు లేకుండా యూరియా సరఫరా చేసిన అధికారులపై తగిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు అవసరమైనంత మేరకు మాత్రమే యూరియా ఇవ్వాలని, నిల్వలు నిరంతరం తనిఖీ చేస్తూ సంబంధిత నివేదికలు సమర్పించాలని సూచించారు. రైతులు యూరియాకు బదులుగా నానో యూరియా ఉపయోగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు . నానో యూరియా వినియోగం వల్ల ఖర్చు తగ్గుతుందని, నేల ఫలవంతత పెరుగుతుందని, పర్యావరణానికి హానికరం కలగదని చెప్పారు. నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామస్థాయిలో రైతు వేదికలు, ఫీల్డ్ డెమోల్లో నానో యూరియా ప్రయోజనాలను వివరించాలని, నానో యూరియా వినియోగాన్ని పెంపొందించాలన్నారు. ఈ సీజన్‌లో 1000 ఎకరాల మునగ సాగు లక్ష్యంగా పెట్టుకోవాలని, ఈ పంట ద్వారా రైతులకు తక్కువ ఖర్చుతో మంచి ఆదాయం లభిస్తుందన్నారు. మునగ సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం చేపట్టాలన్నారు. అజోల్ల పెంపకం, బయోచార్ తయారీ వంటి పర్యావరణహిత చర్యలు రైతులకు విస్తృతంగా పరిచయం చేయాలని, ఇవి పంటల ఉత్పాదకత పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ తెలిపారు. అజోల్ల వల్ల పశుగ్రాస సమస్యకు పరిష్కారం దొరకడమే కాకుండా, మట్టిలో మైక్రోబయాలజికల్ జీవ క్రియలు మెరుగవుతాయని వివరించారు. బయోచార్ వాడకం వల్ల నేలలో తేమ నిల్వ పెరిగి, దిగుబడి పెరుగుతుందని వెల్లడించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డీఎస్ఓ అవధాని శ్రీనివాసరావు, డిపిడి ఆత్మ బి. సరిత, మార్క్ఫెడ్ డిఎం సునీత, సొసైటీ సీఈఓలు, వ్యవసాయ శాఖ ఏ డి ఏ లు, ఏవోలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి

### జిల్లా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్: శుక్రవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు 2025 గోడపత్రికలను ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా జిల్లాలోని 11 ప్రాజెక్టుల పరిధిలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు, తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని పుట్టిన ప్రతి బిడ్డకు మొదటి గంటలోపు తప్పనిసరిగా తల్లిపాలు పట్టాలని, అలాగే బిడ్డకు మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే బిడ్డకు సంపూర్ణ ఆహారం అని, దీనిని ప్రతి తల్లి పాటిస్తూ విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా కార్యచరణ రూపొందించుకోవాలని సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే వారోత్సవాలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల సిబ్బంది, ఆశాలు, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలు, డి ఆర్ డి ఏ, లైన్ డిపార్ట్మెంట్లు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ సౌరభ్ శర్మ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ని ఆవిష్కరించి వారం రోజుల షెడ్యూల్ను విడుదల చేయడం జరిగింది. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ఏ రోజు ఏం చేయనున్నారు దానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆగస్టు 1న ప్రతి అంగనవాడి కేంద్రం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపెయిన్ నిర్వహించనున్నారు. ఇందులో తల్లులకు తల్లిపాల ప్రాధాన్యతను వివరిస్తారు, రెండవ తేదీన ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తల్లిపాల ప్రాధాన్యతను తల్లులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పిస్తారు, నాలుగో తేదీన అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించి అంగనవాడి టీచర్స్, ఆశా వర్కర్లు బ్రెస్ట్ ఫీడింగ్ పై అవగాహన కల్పిస్తారు. ఐదో తేదీన ఇంటింటికి వెళ్లి తల్లిపాల ప్రాధాన్యతపై ప్రచారం చేస్తారు, 6న చేతులను శుభ్రం చేసుకునే అంశంపై అవగాహన కల్పిస్తారు. ఏడోవ తేదిన స్వయం సహాయక సంఘాల సభ్యులు, మెప్మా, సెర్ప్ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, బ్రెస్ట్ ఫీడింగ్ పై విస్తృత అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి జయలక్ష్మి, సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ పి.సంపత్, సూపర్వైజర్ రమా దేవి పోషణ అభియాన్ జిల్లా ప్రాజెక్టు అసిస్టెంట్ బి. రాము, బ్లాక్ కోఆర్డినేటర్ సోనీ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నూతన పరిశ్రమలకు అనుమతులను మంజూరు చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ జిల్లా, ఆగస్టు 01 (తీన్మార్ న్యూస్): హనుమకొండ జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పారిశ్రామిక ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించిన యూనిట్లకు వచ్చిన దరఖాస్తులు, పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన అనుమతులు, ఆయా శాఖల వద్ద పెండింగ్ లో ఉన్న వాటి వివరాలను జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. టీ ప్రైడ్ పథకం కింద ఆరు యూనిట్లకు సబ్సిడీ మంజూరైందని జిఎం తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో నూతన పరిశ్రమలకు కావాల్సిన చట్టపరమైన అనుమతులు త్వరితగతిన ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం దరఖాస్తులను త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకం గురించి వివిధ కులవృత్తుదారులకు, యువతకు అవగాహన కల్పించి పథకానికి దరఖాస్తు చేసుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. తెలంగాణ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ గురించి నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించి ఉపాధి అవకాశాలు పొందే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు అధికారులు సమన్వయంతో అనుమతులు మంజూరు చేయాలన్నారు. చిన్న తరహా పరిశ్రమల స్థాపన పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వైవి గణేష్, డిఆర్డిఓ మేన శ్రీను, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, రవాణా శాఖ ఎంవీఐ వేణుగోపాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ సునీత, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ మహేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, డిటిడిఓ ప్రేమకళ, టీజిఐఐసీ మేనేజర్ మహేష్, జిల్లా ఉపాధి కల్పన అధికారి మల్లయ్య, జిడబ్ల్యూఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్, బీసీ వెల్ఫేర్ అధికారి లక్ష్మణ్, కుడా, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సాగునీటి జలాలపై అవగాహన తెచ్చుకోండి

- బనకచర్లపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఎలా
- ఇదేమీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదని గుర్తుంచుకో
- లోకేశ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ఆగస్ట్ 1:** సాగునీటి జలాల్లో నారా లోకేశ్‌కు అవగాహనం లోపం ఉందని, ఆయన యంగ్‌స్టర్.. భవిష్యత్‌ను చెడగొట్టుకుంటున్నారని, అవగాహన లేకుండా మాట్లాడి ప్రజల ముందు అభాసుపాలు కావద్దని, ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌పై బిఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. ఇది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాదు.. పొక్కలు కొట్టేందుకు అని నారా లోకేశ్‌కు హరీశ్‌రావు వార్నింగ్ ఇచ్చారు. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. గురువారం నారా లోకేశ్ మాట్లాడుతూ.. మిగులు జలాలు సముద్రంలో కలుస్తున్నాయి.. కనబడుత లేదా అంటున్నాడు. అధికారం ఉంది కదా.. మందబలం ఉంది.. సీఎం రేవంత్, కేంద్రం మా చేతుల్లో ఉన్నారని ఏది మాట్లాడితే అది మాట్లాడితే చెల్లుతదనుకుంటే పొరపాటని అన్నారు. మిగులు జలాలు సముంద్రంలో కలుస్తున్నాయి అంటున్నారు కదా.. ఒక వేళ నీళ్లు ఉన్నదే నిజమైతే కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ వాటర్ కమిషన్ మీ డీపీఆర్‌ను ఎందుకు తిప్పి పంపింది. గోదావరి రివర్ మేనేజమెంట్ బోర్డు ఎందుకు తిప్పి పంపింది. కేంద్ర ప్రభుత్వ పర్యావరణ మంత్రిత్వ శాఖ కూడా తిరస్కరించింది. నీళ్లు ఉన్నది నిజమైతే నాలుగు కేంద్ర సంస్థలు బనచర్లకు ఎందుకు తిరస్కరించాయో లోకేశ్ సమాధానం చెప్పాలి. గోదావరిలో తెలంగాణ వాటా ఎంత..? ఏపీ వాటా ఎంతో సమాధానం చెప్పాలని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు పొక్క కొట్టి తీసుకుపోతున్నామా? పొక్క కొట్టేందుకు ఇది ఏమైనా శ్రీశైలం ప్రాజెక్టా..? పోతిరెడ్డిపాడు ప్రాజెక్టా..? ఇది ఏమైనా ఉమ్మడి ఆంధ్రప్రదేశా? కాళేశ్వరం ఒక లిఫ్ట్ ఇరిగేష్ ప్రాజెక్టు.. దీనికి పొక్క కొట్టుడు, చిల్లు కొట్టు-డు ఉండదు. ఆనాడు ఉమ్మడి ఏపీలో ఈనాటి కాంగ్రెస్ నేతలు పదవుల కోసం పెదవులు మూసుకోవడం వల్ల మీరు ఆడిందే ఆట పాడిందే పాట.. పోతిరెడ్డి పాడుకు పొక్క కొట్టి నీళ్లు తీసుకుపోయారు.. ఈనాటి కాంగ్రెస్ నాయకుల మౌనం వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగింది. కానీ ఇక్కడున్నది బీఆర్ఎస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంగా ఉంది. ఇష్టమొచ్చినట్టు పొక్క కొడుతాం అంటే చూసుకుంటూ ఊరుకోం అని నారా లోకేశ్‌ను హరీశ్‌రావు హెచ్చరించారు. ప్రాజెక్టుకు అనుమతి లేదని నారా లోకేశ్ మాట్లాడుతు న్నాడు. ఒకటి కాదు రెండు కాదు 11 అనుమతులు ఉన్నాయి. అనుమతుల లేఖలు పంపిస్తాను వెరిఫై చేసుకోం డి అని హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ బాబు ఏడు లేఖలు రాశారు. నిన్ననేమో మేం కాళేశ్వరం వ్యతిరేకించామా? అని లోకేశ్ సన్నాయి నొక్కులు నొక్కుతున్నాడని హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. హరీష్ రావు మాట్లాడుతూ.. 'బనకచర్ల కట్టి తీరుతాం అని లోకేష్ మాట్లాడుతున్నారు.. కేంద్రం బలం, రేవంత్ రెడ్డి బలం చూసుకొని లోకేష్ మాట్లాడుతున్నారు.. లోకేష్ అలా మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు స్పందించ లేదు.. సీఎం, మంత్రులు ఎవరూ కూడా ఖండించలేదు.. ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం నోరు మూసుకొని ఉంది.. మేము కడితే ఎవరు ఆపుతారో చూస్తాం అని లోకేష్ అంటుంటే.. బనకచర్ల కట్టట్లేదు అని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. బనకచర్ల పై లోకేష్ బరితెగింపు మాటలు మాట్లాడుతున్నారు.. సాగునీటి ప్రాజెక్టుల పై లోకేష్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండి పడ్డారు. బనకచర్ల ప్రాజెక్టు ఆపే వరకు పోరాడతాము.. మీరు కట్టి తీరుతాం అంటే మేము అడ్డుకొని తీరుతాం.. తెలంగాణ ను అడ్డుకుంటే ఎలా తెచ్చుకున్నామో తెలుసు కదా.. కేంద్రం నీ చేతిలో ఉంది కాబట్టి సీడబ్ల్యూసీ ని ఒప్పిస్తాం అంటున్నావు.. లీగల్ గా కోట్లాడి బనకచర్ల ఆపుతామని హరీష్ రావు స్పష్టం చేశారు. అసలు నారా లోకేశ్ వ్యాఖ్యలపై సీఎం రేవంత్ ఎందుకు నోరు మెదపడం లేదని హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ తన పదవిని కాపాడుకోవడం కోసం.. బీజేపీ తమ పీఠాన్ని ఢిల్లీలో కాపాడుకునేందుకు టీడీపీకి సహకరిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు రాజకీయాలు

- ఆంధ్రాకు మేలు చేసేలా గతంలో నిర్ణయాలు
- తప్పిదాలు సరిదిద్దేలా కాంగ్రెస్ అడుగులు
- పాదయాత్రలో బిఆర్ఎస్‌పైఘాటు విమర్శలు



**వికారాబాద్, ఆగస్ట్ 1:** బీఆర్ఎస్ అధినాయకత్వంపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు చేశారు. బనకచర్ల విషయంలో గత పాలకులదే ముమ్మాటికీ తప్పని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, హరీష్‌రావు తాకట్టు- రాజకీయాలు చేసి ఆంధ్రా పాలకులకు మేలు చేశారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల తప్పిదాలను సరిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆ దిశగా అడుగులు వేస్తోందని ఉద్ఘాటించారు. తాకట్టు పెట్టిన వాటాను వెనక్కు తేవడానికి ప్రయత్నిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు తమ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు మహేష్ కుమార్ గౌడ్. శుక్రవారం వికారాబాద్ జిల్లా పరిగిలో మహేష్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా పరిగిలో జనహిత పాదయాత్ర ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో 2014 నుంచి మొన్నటి వరకు గత బీఆర్ఎస్ పాలకులు చేసిన తప్పిదాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని తెలిపారు. అప్పటి ఆంధ్రా పాలకులకు కేసీఆర్, హరీష్‌రావు తలొగ్గి కాంప్రమైజ్ అయ్యారని ఫైర్ అయ్యారు మహేష్ కుమార్ గౌడ్. బనకచర్ల ప్రాజెక్టు సంపూర్ణంగా పూర్తయితే తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతుందని మహేష్ కుమార్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి అడ్డుకట్ట వేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు బయటకు వస్తాయని పసిగట్టి తమ ప్రభుత్వంపై ముందే ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. బనకచర్ల విషయంలో గత కేసీఆర్ ప్రభుత్వం తప్పు చేసింది... దాన్ని సరిదిద్దే క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మహేష్ కుమార్ గౌడ్ పరిగి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో ముఖ్య ఉద్దేశం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకం కావడం, వారి సమస్యలు తెలుసుకోవడం అని ఆయన స్పష్టంగా తెలిపారు. మేము అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల మధ్యలో ఉండాలన్న ఉద్దేశంతోనే ఈ పాదయాత్రను ప్రారంభించాం. ఇది కేవలం ఒక రాజకీయ కార్యక్రమం కాదు. ప్రజల జీవితాల్లో ఎదుర వుతున్న వాస్తవాలను నేరుగా తెలుసుకోవడానికి, వారి సలహాలు, సూచనలు స్వీకరించడానికి ఇదొక సాధనంలా వుంది,' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీ యాత్రల నుండి రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర వరకు పాదయాత్రలు దేశ ప్రజలను చైతన్యపరిచిన ఉదాహరణలుగా నిలిచాయని గౌడ్ గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలు కూడా ప్రజల్లో కొత్త ఆశలు నింపాయన్నారు. అదే దారిలో టీ-పీసీసీ ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టిందని చెప్పారు. ఈ యాత్రలో ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్‌తో పాటు- రాష్ట్ర మంత్రులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తదుపరి పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా పాల్గొననున్నట్లు మహేష్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏడున్నర లక్షల కోట్ల అప్పులతో తాము అధికారం చేపట్టామని, అయినప్పటికీ ప్రతి నెలా 6 వేల కోట్ల అప్పు చెల్లిస్తూ, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గౌడ్ వివరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నిబంధనపై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టు-బడి ఉందని స్పష్టం చేశారు. ప్రజల ఆకాంక్షలకే స్పందనగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. వారికి న్యాయం చేయడమే మా లక్ష్యం, అంటూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు.

# తెలంగాణలో రేషన్ కార్డుల పండుగ




- ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మల ఇళ్లు
- వీటిపై బిఆర్ఎస్ నేతలో చర్చకు సిద్ధం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్1 :** తెలంగాణలో ఇప్పుడు రేషన్ కార్డుల పండుగ జరుగుతోందని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, ఉచిత బస్సులు, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత కరెంట్, 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని సంతోషం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనూ 3,500 ఇళు ఇస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొత్తగా 5500 రేషన్ కార్డులు ఇస్తున్నామని నొక్కిచెప్పారు. ఈ విషయంపై బీఆర్ఎస్ నేతలు చర్చకు సిద్ధమా అని మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. రేషన్ కార్డుల్లో అర్హులు ఉంటే లబ్ధిదారులందరికీ అందజేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. రేషన్ కార్డుల్లో 2,30,000 మంది నూతన పేర్లు చేర్చామని చెప్పుకొచ్చారు. రేషన్ కార్డులు రాని పేదలు దరఖాస్తు చేసుకుంటే పార్టీలకు అతీతంగా అందజేస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో రోడ్లు, విద్యుత్, ఇతర సమస్యలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిష్కరిస్తున్నామని వెల్లడించారు. 56941 రేషన్ కార్డులు ఉంటే 2లక్షల మందికి సన్నబియ్యం అందజేస్తున్నామని ప్రకటించారు. అభివృద్ధి పనుల్లో తమ ప్రభుత్వం రాజకీయం చేయదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం రేషన్ కార్డుల పంపిణీని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. స్థానిక ఫంక్షన్ హాల్లో ఏర్పాటు- చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హరిచందన, కార్పొరేటర్లు సీఎన్ రెడ్డి, దేదీప్య, రాజ్‌కుమార్ పటేల్ తదితరులతో కలిసి లబ్ధిదారులకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 11 ఏళ్ల తర్వాత తొలిసారిగా ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులను అందజేసిందని ప్రకటించారు. గత కేసీఆర్ ప్రభుత్వం పేదలకు ఎలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించలేదని.. తమ ప్రభుత్వంలో రేషన్ కార్డుల కోసం ప్రజల ఎదురుచూపులకు తెరపడిందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ సభలో వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మాట్లాడుతూ.. గత కేసీఆర్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం సుమారు 6 లక్షల పై చిలుకు కార్డులను అందజేశామని తెలిపారు. దేదీప్య మాట్లాడు తుండగా మంత్రి పొన్నం ప్రభాకర్ అడ్డు తగిలారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తెలంగాణలో భారీ సంఖ్యలో రేషన్ కార్డులను తమ ప్రభుత్వం అందజేస్తోందని ఆక్వా చైర్మన్ రాఘవరెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశం అనంతరం వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య మీడియాతో మాట్లాడారు. రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాజకీయ సభగా నిర్వహించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో పార్టీ తరఫున ఎవరికీ సీటు- కేటాయించిన పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని దేదీప్య పేర్కొన్నారు.



# హెచ్ఎంఎస్ నేతతో ఎమ్మెల్సీ కవిత భేటీ

**సింగరేణిలో కలిసి పనిచేసేలా వ్యూహం**

**నల్లనేల నుంచే సమరశంఖం పూరించేందుకు సిద్ధం**

**10న హెచ్ఎంఎస్, సింగరేణి జాగృతి చర్చలు**

**హైదరాబాద్, ఆగస్టు 1:** హెచ్ఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సింగరేణి కార్మిక నేత రియాజ్ అహ్మద్ తో ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భేటీ అవడం కలకలం రేపుతోంది. ఈ సమావేశం రహస్యంగా సాగినప్పటికీ దీనికి సంబంధించిన వివరాలు బయటకు పొక్కాయి. రియాజ్ అహ్మద్ హైదరాబాద్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో కలుసుకుని సింగరేణి కార్మికుల సమస్యలు, హక్కుల రక్షణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా తెలంగాణ జాగృతి సంస్థతో హెచ్ఎంఎస్ కలిసి పని చేసే అంశంపై దృష్టి సారించారు. ఈ విషయమై రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ చర్చలు జరిగిన విషయాన్ని అంగీకరించారు. కవితక్కతో ఇరువురు కలిసి పనిచేసే విషయంలో సానుకూల వాతావరణంలో చర్చించినట్లు చెప్పారు. కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, వేతన సవరణలు, కాంట్రాక్ట్ కార్మికుల పునర్నిర్మాణ హక్కులపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. కొద్ది రోజులుగా కవిత కొత్త పార్టీవైపు మొగ్గ చూపుతోందనే ప్రచారం కొనసాగుతోంది. ఈ సమయంలో కవిత తనకు ఆది నుంచీ పట్టున్న సింగరేణిపై దృష్టి సారించారు. ఆమె కొద్ది రోజుల కిందట సింగరేణి జాగృతి పేరిట కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసి, కోఆర్డినేటర్లను కూడా నియమించారు. అదే సమయంలో సింగరేణి కార్మికసంఘ నేతలతో హైదరాబాద్ లో భేటీ అయ్యారు. అయితే, అదే సమయంలో బీఆర్ఎస్ అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి అనుబంధంగానే సింగరేణి జాగృతి కూడా పనిచేస్తుందని కవిత ప్రకటించారు. అయితే, టీబీజీకేఎస్ ఉన్నా కొత్త సంఘాన్ని ఎందుకు స్థాపించారనే ప్రశ్నలు కార్మిక వర్గంలో వెల్లువెత్తాయి. సింగరేణిలో తన పట్టు నిలుపుకుని ముందుకు వెళ్లాలనే ఆలోచనలో భాగంగానే కవిత ఉన్నట్లు తెలుస్తోంది. కేసీఆర్ కు లేఖ రాసిన తర్వాత తన మొదటి పర్యటన సింగరేణి ప్రాంతంలో పెట్టుకుని తన వెంట వచ్చేదెవరు..? బలాబలాలు ఇలా అంచనా వేసిన కవిత సింగరేణి నుంచే తాడోపేడో తేల్చుకునేలా పావులు కదుపుతున్నట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హెచ్ఎంఎస్ నేతలతో మంతనాలు చేసి కలిసి పనిచేసేలా వ్యూహం రూపొందిచారు. ఈ నెల 10న హెచ్ఎంఎస్ నేతలు, సింగరేణి జాగృతి నేతలు కలిసి భవిష్యత్ ప్రణాళిక రూపొందించనున్నారు.

# సచివాలయ సందర్శకులకు ఈ-పాస్

**హైదరాబాద్,ఆగస్ట్1:** రాష్ట్ర సచివాలయంలోకి సందర్శకుల ఎంట్రికి ఈ -పాస్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ విధానం విజిటర్ ఈ పాస్ మేనేజ్ మెంట్ సిస్టమ్ నుంచి అమలులోకి వచ్చింది. ఇకపై సచివాలయంలోకి నిత్యం ఎంతమంది సందర్శకులు ప్రవేశిస్తున్నారు, ఏయే ప్రభుత్వ శాఖల వద్దకు ఎంత మంది సందర్శకులు వెళ్తున్నారనే వివరాలు స్పష్టం అయ్యే అవకాశం ఉంది. కొత్త సచివాలయం నిర్మాణం పూర్తి అయ్యాక గత ప్రభుత్వం సచివాలయంలోకి సందర్శకులను, మీడియా ప్రతినిధులను అనుమతించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం రోజు నుంచి సచివాలయంలో మీడియాను, సందర్శకులను అనుమతిస్తున్నారు. అయితే ఇటీవల కాలంలోసచివాలయంలోకి సందర్శకుల తాకిడితో పాటు- వాహనాల రాకపోకల సంఖ్య గణనీయంగా పెరిగి పోయింది. వాహనాలను భద్రతా తనిఖీలు నిర్వహించడం కూడా గగనంగా మారింది. అందరూ విఐపిలకు సంబంధించిన వారు కావడం వల్ల వారి వాహనాలను నిలిపితేనే కసురుకునే పరిస్థితులను భద్రతాసిబ్బంది ఎదుర్కొంటు-న్నారు. సచివాలయంలో మంత్రులఅ వద్దకు వచ్చే పెద్దలు కొందరు వాహన భద్రత ప్రమాణాలు పాటించకపోవడం గమనార్హం. ఎవ్వరిని నొప్పించకుండా భద్రతా సిబ్బంది తమ విధులను నిర్వహిస్తున్నప్పటికీ అప్పుడప్పుడు మంత్రుల పేషీల నుంచి వారికి మందలింపులు ఎదుర్కొనక తప్పడంలేదు. సచివాలయంలో పార్కింగ్ స్థలానికి మించి వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడం వల్ల సచివాలయం భద్రతాసిబ్బందికి కూడా ఇబ్బందికరంగా మారింది.

# ప్రజ్వల్ రేవణ్ణ రేపిస్టే

**దోషిగా తేల్చిన ప్రత్యేక కోర్టు • నేడు తీర్పును ప్రకటించే అవకాశం**

**బెంగళూరు,ఆగస్ట్1 :** అత్యాచారం కేసులో జేడీఎస్ అధినేత దేవెగౌడ మనవడు, కర్ణాటక మాజీ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ దోషిగా తేలాడు. బెంగళూరు ప్రత్యేక న్యాయస్థానం శుక్రవారం ఈ తీర్పును వెలువరించింది. దీనిపై శనివారం శిక్ష ఖరారు చేయనుంది. ఈ తీర్పు వినగానే ప్రజ్వల్ కోర్టు గదిలోనే కంటతడి పెట్టుకున్నాడు. ప్రజ్వల్ అత్యాచారానికి పాల్పడ్డాడని, ఆ దారుణాన్ని రికార్డు చేసి బెదిరించే వాడంటూ ఓ మహిళ సైబర్ క్రైమ్ స్టేషన్‌లో గతేడాది ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేక బృందం దర్యాప్తు చేసి 2వేల పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసింది. విచారణలో భాగంగా 123 ఆధారాలను సేకరించింది. దీనిపై ప్రత్యేక న్యాయస్థానంలో డిసెంబర్ 31, 2024న విచారణ ప్రారంభమైంది. ఫోరెన్సిక్ ఆధారాలను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. గతేడాది లోక్‌సభ ఎన్నికల వేళ హాసన సెక్స్ కుంభకోణం కర్ణాటకలో ప్రకంపనలు సృష్టించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఓ మహిళ షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన తల్లిపై కొన్నేళ్ల క్రితం బెంగళూరులోని నివాసంలో ప్రజ్వల్ రేవణ్ణ అత్యాచారానికి పాల్పడినట్లు- ఆరోపించింది. దీనికి సంబంధించి సిట్ అధికారుల ఎదుట వాంగ్మూలాన్ని ఇచ్చింది. అంతే కాకుండా ప్రజ్వల్ వీడియో కాల్‌లో బెదిరించి తన దుస్తులు విప్పించినట్లు- తెలిపింది. అందుకు నిరాకరిస్తే.. నాకు, మా అమ్మకు హాని తలపెడతానని బెదిరించేవాడని ఆమె పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. తాము ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగానే.. తన తండ్రిని ఉద్యోగం నుంచి తొలగించారని పేర్కొంది. తన నివాసంలో పనిచేసే మహిళలను ప్రజ్వల్ వేధింపులకు గురిచేశాడని తెలిపింది. ప్రజ్వల్ బాధితుల్లో ఎంతో మంది మహిళలు ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

# పచ్చిక పిచ్‌పై పేసర్ల వీరవిహారం

**ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ 247 ఆలౌట్**

**నిప్పులు చెరిగిన సిరాజ్, ప్రసిద్ధ్**

**రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 75/2**

**ఓవల్‌లో రెండో రోజు 15 వికెట్లు**




ఓవల్: పచ్చికతో కూడిన ఓవల్ పిచ్ పేసర్లకు సహకరిస్తుండటంతో భారత్, ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న ఐదో టెస్టులో రెండో రోజు ఇరుజట్ల బౌలర్లు వికెట్ల పండుగ చేసుకున్నారు. రెండు జట్ల పేసర్లు 15 (భారత్ 9, ఇంగ్లండ్ 6) వికెట్లు పడగొట్టడంతో సిరీస్ విజేతను తేల్చే నిర్ణయాత్మక టెస్టు రసకందాయకంలో పడింది. గిల్ సేన తొలి ఇన్నింగ్స్‌లో 224 పరుగులకు ఆలౌట్ అవగా బదులుగా ఇంగ్లండ్.. 247 రన్స్‌కు కుప్పకూలింది. భారత పేస్ ద్వయం ప్రసిద్ధ్ కృష్ణ (4/62), మహ్మద్ సిరాజ్ (4/86) నిప్పులు చెరిగారు. జాక్ క్రాలీ (57 బంతుల్లో 64, 14 ఫోర్లు) ధనాధన్ ఇన్నింగ్స్ ఆడగా హ్యారీ బ్రూక్ (64 బంతుల్లో 53, 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌కు వచ్చిన టీమ్‌ఇండియా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 18 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. జైస్వాల్ (49 బంతుల్లో 51 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ శతకంతో కదం తొక్కాడు. రాహుల్ (7), సాయి (11) ఔట్ అయ్యారు. భారత ఆధిక్యం 52 పరుగులుగా ఉ ంది.

**34 బంతుల్లోనే..**

తొలి రోజు తడబడ్డా సాయి, కరుణ్ (57) పోరాటంతో నిలదొక్కుకున్న భారత్.. రెండో రోజు 34 బంతుల్లో మరో 20 పరుగులు జోడించి చివరి నాలుగు వికెట్లు కోల్పోయింది. అట్కిన్సన్ (5/33), టంగ్ (3/57) ధాటికి భారత లోయరార్డర్ నిలువలేకపోయింది. రెండో రోజు టంగ్ తన రెండో ఓవర్లోనే కరుణ్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. ఆ మరుసటి ఓవర్లో అట్కిన్సన్.. వాషింగ్టన్ (26)ను ఔట్ చేశాడు. తన తర్వాతి ఓవర్లో అతడు.. సిరాజ్, ప్రసిద్ధ్‌ను డకౌట్ చేయడంతో భారత ఇన్నింగ్స్ ముగిసింది.

**నాటు కొట్టుడు**

తొలి ఇన్నింగ్స్‌ను ఇంగ్లండ్ ఎప్పట్లాగే దూకుడుగా ఆరంభించింది. ఓపెనర్లు క్రాలీ, డకెట్.. బుమ్రా లేని భారత బౌలింగ్ దళాన్ని చెడుగుడు ఆడుకున్నారు. క్రాలీ అయితే బౌండరీలతో విరుచుకుపడటంతో ఒకదశలో ఇంగ్లండ్ రన్‌రేట్ 7దాకా చేరింది. మరో ఎండ్‌లో డకెట్.. ఆకాశ్ దీప్‌ను లక్ష్యంగా చేసుకుని భారీ షాట్లు ఆడాడు. సిరాజ్ కూడా ప్రభావం చూపకపోవడంతో ఇంగ్లండ్ 12 ఓవర్లకే 92/0గా నిలిచింది. అయితే ఆకాశ్.. 13వ ఓవర్లో డకెట్‌ను ఔట్ చేయడంతో గిల్ సేన ఊపిరి పీల్చుకుంది. ఆకాశ్ బౌలింగ్‌లోనే బౌండరీతో క్రాలీ ఈ సిరీస్‌లో మూడో అర్ధ శతకం పూర్తిచేశాడు.

**ఏం తినొచ్చారో గానీ..**

భోజన విరామానికి వెళ్లిన భారత పేస్ దళం.. ఏం తినొచ్చిందో గానీ లంచ్ తర్వాత ఇన్నింగ్స్ స్వరూపమే మారిపోయింది. లంచ్ అనంతరం ప్రసిద్ధ్ వేసిన ఇన్నింగ్స్ 22వ ఓవర్లో షాట్ ఆడబోయిన క్రాలీ.. మిడ్‌వికెట్ వద్ద జడేజాకు క్యాచ్ ఇచ్చాడు. ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌లో ఇదే కీలకమలుపు. 25వ ఓవర్లో గిల్.. సిరాజ్ చేతికి బంతినివ్వడంతో ఆతిథ్య జట్టు కష్టాలు రెట్టింపయ్యాయి. ఈ హైదరాబాదీ పేసర్ మొదట.. పోప్ (22)ను వికెట్ల ముందు బలిగొనగా కొద్దిసేపటికి జో రూట్ (29)నూ లెగ్‌బిఫోర్‌గా వెనక్కి పంపాడు.




అదే ఊపులో బెతెల్ (6)నూ యార్కర్‌తో బోల్తా కొట్టించాడు. 42వ ఓవర్లో ప్రసిద్ధ్.. స్మిత్ (8), ఓవర్టన్ (0)ను ఔట్ చేసి ఇంగ్లండ్ నడ్డివిరిచాడు. అట్కిన్సన్ (11).. ప్రసిద్ధ్ బౌలింగ్‌లోనే ఆకాశ్‌కు క్యాచ్ ఇచ్చాడు. ఈ క్రమంలో హ్యారీ బ్రూక్ ఒంటరిపోరాటం చేసి ఆతిథ్య జట్టుకు 23 పరుగుల కీలక ఆధిక్యాన్ని కట్టబెట్టాడు. అర్ధశతకం తర్వాత బ్రూక్.. సిరాజ్ వేసిన 52వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ అవడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. తొలి ఇన్నింగ్స్‌లో ఫీల్డింగ్ చేస్తూ గాయపడటంతో క్రిస్ వోక్స్ బ్యాటింగ్‌కు రాలేదు. గాయంతో అతడు ఈ మ్యాచ్ మొత్తానికి దూరమయ్యాడు.


**సంక్షిప్త స్కోర్లు**

భారత్ తొలి ఇన్నింగ్స్: 224 ఆలౌట్ (కరుణ్ 57, సాయి 38, అట్కిన్సన్ 5/33, టంగ్ 3/57)బీ

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 51.2 ఓవర్లలో 247 ఆలౌట్ (క్రాలీ 64, బ్రూక్ 53, ప్రసిద్ధ్ 4/62, సిరాజ్ 4/86)బీ

భారత్ రెండో ఇన్నింగ్స్: 18 ఓవర్లలో 75/2 (జైస్వాల్ 51లి, టంగ్ 1/25)

# శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్




లండన్ ఓవల్ టెస్టులో టీమ్‌ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్?లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్‌లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్?లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్?లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్?లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్‌పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్?లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్‌లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్?లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన టీమ్‌ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్?లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు ఛాన్స్ ఉంది. ఈ సిరీస్?లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్‌లో ఇంకో రెండు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్?ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్?కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్?లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్?లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్?లో గిల్?కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్?బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్‌గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్‌మన్ మన్ రికార్డును సమం చేశాడు.




# బుమ్రాపై బీసీసీఐ సీరియస్?

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా విషయంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఇంగ్లండ్ పర్యటనలో జస్‌ప్రీత్ బుమ్రా మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడిన విషయం తెలిసిందే. ఓవల్ వేదికగా గురువారం ప్రారంభమైన ఆఖరి టెస్ట్ మ్యాచ్‌కు బుమ్రా దూరంగా ఉన్నాడు. వర్క్‌లోడ్‌లో భాగంగానే అతన్ని టీమిండియా మేనేజ్‌మెంట్ దూరంగా ఉంచింది. అయితే బుమ్రాకు రెస్ట్ ఇవ్వడాన్ని మాజీ క్రికెటర్లు తప్పుబట్టారు. అన్ని మ్యాచ్‌లు ఆడలేనప్పుడు సిరీస్‌లకు ఎంపిక చేయడం ఎందుకని ప్రశ్నించారు. ఈ క్రమంలోనే బుమ్రా విషయంలో బీసీసీఐ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటేనే బుమ్రాను జట్టులోకి తీసుకోవాలని సెలెక్టర్లకు సూచించినట్లు వార్తలు వస్తున్నాయి.'స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్‌లు ఎప్పటికప్పుడు ఆటగాళ్ల వర్క్‌లోడ్‌పై అధ్యయనం చేస్తూనే ఉంటారు. బుమ్రా ఫిట్‌గా ఉండటం జట్టుకు కీలకం. వైద్య బృందం పర్యవేక్షించిన తర్వాతే అతన్ని తుది జట్టులో ఆడించడం జరుగుతుంది. అతను అన్ని మ్యాచ్‌లు ఆడగలడని భావిస్తేనే ఏదైనా సిరీస్‌కు ఎంపిక చేయాలనే ఆలోచనలో బీసీసీఐ, సెలెక్షన్ కమిటీ ఉంది.'అని ఓ బీసీసీఐ అధికారి చెప్పినట్లు జాతీయ మీడియా పేర్కొంది.అయితే ఈ వార్తలను టీమిండియా అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే ఖండించాడు. ఇందులో నిజం లేదని చెప్పాడు. 'బుమ్రాపై వస్తున్నవన్నీ తప్పుడు వార్తలే. అతన్ని అన్ని మ్యాచ్‌ల్లోనూ ఆడించాలని అనుకుంటాం. కానీ అతని శరీరం సహకరించాలి కదా? అతని శరీరానికి గౌరవం ఇవ్వాలి. అందుకే బుమ్రా వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌ను జాగ్రత్తగా పరీక్షిస్తున్నాం. ఇష్టానుసారం ఆడుతానని బుమ్రా ఎప్పుడూ చెప్పలేదు. ఇలాంటి కామెంట్స్ రావడం బాధాకరం. మూడు టెస్ట్‌లు మాత్రమే ఆడుతానని సిరీస్‌కు ముందే చెప్పాడు. ఆ మ్యాచ్‌లు ఏంటో మేనేజ్‌మెంటే నిర్ణయించాలన్నాడు. పరిస్థితులకు అనుగుణంగా మేం నిర్ణయాలు తీసుకున్నాం.'అని డస్కాటే పేర్కొన్నాడు.జస్‌ప్రీత్ బుమ్రా సుదీర్ఘ కాలంగా వెన్ను గాయంతో ఇబ్బంది పడుతున్నాడు. అతని విలక్షణమైన బౌలింగ్ శైలి కారణంగా వెన్నుపై అదనపు భారం పడుతోంది. గతేడాది టీ20 ప్రపంచకప్ ముందు జట్టుకు దూరమైన బుమ్రా.. న్యూజిలాండ్‌తో మూడు టెస్ట్‌ల సిరీస్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో బరిలోకి దిగాడు. ఈ పర్యటనలో కెప్టెన్‌గా జట్టు బౌలింగ్ భారాన్ని ఒక్కడే మోసాడు. ఆ సిరీస్ ఆఖరి మ్యాచ్‌లో గాయపడిన అతను ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడలేదు. మళ్లీ ఐపీఎల్‌తోనే రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌లో బుమ్రా పేస్ దారుణంగా పడిపోయింది. చీల మండ గాయంతో కూడా అతను ఇబ్బంది పడ్డాడు. ఈ క్రమంలోనే అతను ఆఖరి మ్యాచ్‌కు దూరమయ్యాడు.




# కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశా

**వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్**

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమి కోహ్లీ తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లీతో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లీని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు. ఈ ఓటమి కారణంగా విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఒక్క ఐసీసీ టైటిల్‌ను అందించలేకపోయాడు. అతని సారథ్యంలో టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసింది. అతని సారథ్యంలో టీమిండియా 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ చేరడం, 2019 వన్డే ప్రపంచకప్ సెమీస్, డబ్ల్యూటీసీ 2021 ఫైనల్ చేరింది. కానీ తృటిలో టైటిల్ అందుకోలేకపోయింది. టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన కోహ్లీ.. ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ముందు సుదీర్ఘ ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నాడు.

# ఉత్తమ చిత్రం భగవంత్ కేసరి | 71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రకటన






2023 సంవత్సరానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచుకోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది. జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాలనటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్కరించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకేతిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపారు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.




## చకచకా పెద్ది మూవీ షూటింగ్

కీలకమైన సన్నివేశాల చిత్రీకరణతో 'పెద్ది' సినిమా చకచకా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. అందులో భాగంగా రామ్‌చరణ్‌తో పాటు ఇతర తారాగణంపై ఓ వేడుక నేపథ్యంలో సాగే సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా కోసం ప్రత్యేకంగా సెట్‌ని తీర్చిదిద్దారు. ఉత్తరాంధ్ర నేపథ్యంలో సాగే పీరియాడిక్ చిత్రమిది. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. రామ్‌చరణ్ సరసన జాన్వీకపూర్ నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఈ చిత్రం కోసం శారీరకంగా ప్రత్యేకంగా సన్నద్ధమయ్యారు రామ్‌చరణ్. వచ్చే ఏడాది మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ చిత్రంలో కన్నడ నటు-డు శివరాజ్ కుమార్‌తోపాటు-, జగపతిబాబు, దివ్యేందు శర్మ తదితరులు నటిస్తున్నారు.




## కింగ్డమ్ పార్ట్ -2 పై అప్పుడే ప్రకటన


విజయ్ దేవరకొండ అభిమానులు కోరుకున్నట్టుగానే 'కింగ్డమ్' పార్ట్ 2 ఉంటుందని తేలిపోయింది. నాగవంశీయే ఈ విషయం చెప్పారు. కింగ్డమ్‌తో తో ఆయన విజయాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని నిర్మాత సూర్యదేవర నాగవంశీ అన్నారు. విజయ్ ప్రస్తుతం చేస్తున్న సినిమాలు పూర్తవ్వగానే 'కింగ్డమ్ 2' మొదలవుతుందని, అందులో మరో అగ్ర హీరో కూడా ఉంటారని చెప్పారు. ఆయన ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంస్థతో కలిసి సితార ఎంటర్-టైన్‌మెంట్స్ పతాకంపై నిర్మించిన చిత్రమే 'కింగ్డమ్'. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించారు. గౌతమ్ తిన్ననూరి దర్శకుడు. ఈ చిత్రం గురువారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. చిత్రానికి లభిస్తున్న స్పందనపై ఆనందం వ్యక్తం చేసారు. మేం ఊహించినట్టుగానే సినిమాకి మంచి స్పందన లభిస్తోంది. సాంకేతికంగా గొప్పగా ఉందనే ప్రశంసలు లభిస్తున్నాయి. ఒక తెలుగు సినిమాని హాలీవుడ్ స్థాయి సాంకేతికతతో తీశాం. థియేటర్‌కి వచ్చిన ప్రేక్షకులంతా తప్పకుండా సినిమాని ఆస్వాదిస్తారు. త్వరలోనే ఆంధ్రలో విజయోత్సవాన్ని నిర్వహిస్తాం' అన్నారు. 'కింగ్డమ్ 2'లో హీరోయిన్ పాత్రకి ప్రాధాన్యం ఉంటుందని, ఈ సినిమాలో పాట పెట్టేందుకు అవకాశం లభించలేదని ఆయన చెప్పారు. సినిమాలో కీలక పాత్ర పోషించిన నటుడు సత్యదేవ్ మాట్లాడుతూ విజయ్ గెలిస్తే నేను గెలిచినట్టే. ఏదైనా సాధించాలనే తపనతో సొంతంగా వచ్చే ఎంతోమందికి విజయ్ స్ఫూర్తి. ఇందులోని అన్నదమ్ముల బంధం గురించి, నటుల అభినయం గురించి అంతా మాట్లాడుతున్నారు. ఈ సినిమా ఇచ్చిన ఉత్సాహంతో మరిన్ని మంచి సినిమాల్ని అందించడానికి ప్రయత్నిస్తాం అన్నారు.



## బీచ్‌లో ప్రియాంక చోప్రా లుక్ వైరల్

బాలీవుడ్‌లో హీరోయిన్‌గా ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ప్రియాంక చోప్రా గత కొన్ని సంవత్సరాలుగా హాలీవుడ్‌లో వరుస సినిమాలు, సిరీస్‌లు చేస్తున్న విషయం తెల్సిందే. హాలీవుడ్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా ఆఫర్లు దక్కించుకుంటూ, పారితోషికం అందుకుంటున్న ప్రియాంక చోప్రాను అభిమానులు గ్లోబల్ బ్యూటీ అంటూ ముద్దుగా పిలుచుకుంటున్నారు. పేరుకు తగ్గట్లుగానే ముద్దుగుమ్మ ప్రియాంక చోప్రా మొత్తం గ్లోబ్‌లో ఉన్న దేశాలన్నింటిలోనూ గుర్తింపు దక్కించుకుంది. తక్కువ సమయంలోనే హాలీవుడ్‌లో ఎన్నో ప్రాజెక్ట్‌లను చేయడం ద్వారా అక్కడ కూడా టాప్ స్టార్‌గా గుర్తింపు దక్కించుకుంది. కమర్షియల్ సినిమాలతో పాటు నటనకు ఆస్కారం ఉన్న సినిమాలు, సిరీస్‌లు చేయడం ద్వారా ప్రియాంక చోప్రా మంచి గుర్తింపు దక్కించుకుంది. తాజాగా మరోసారి ప్రియాంక చోప్రా బర్త్‌డే కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేసింది. ఈసారి భర్త నిక్‌తో పాటు కూతురు మాల్తీ ఉన్న ఫోటోను పీసీ షేర్ చేయడం ద్వారా మరింతగా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. మొదటి నుంచి ప్రియాంక చోప్రా తన కూతురు పోటోలను హైడ్ చేస్తూ వస్తుంది. ఇప్పుడు కూడా మాల్తీ కిందకు చూస్తున్న ఫోటోను మాత్రమే పీసీ షేర్ చేయడం ద్వారా అభిమానులను నిరుత్సాహంకు గురి చేసింది. నిక్ సింగిల్ షార్ట్ మీద ఉండగా, ప్రియాంక గ్రీన్ కలర్ బికినీ ధరించి ఉంది. స్టైలిష్ గాగుల్స్‌ను ధరించడం ద్వారా వీరిద్దరూ కట్టిపడేస్తున్నారు. ఆకట్టుకునే అందంతో పాటు, వీరిద్దరి జోడీ భలే ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## అందాల ప్రణీత స్టైలిష్ షో



కన్నడ మూవీ 'పోర్కి'తో ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ప్రణీత సుభాష్ టాలీవుడ్‌లో పలు సినిమాల్లో నటించిన విషయం తెల్సిందే. 2010లో 'ఎమ్ పిల్లో ఎమ్ పిల్లాడో' సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టింది. ఆ సినిమా కమర్షియల్‌గా పెద్ద విజయాన్ని సొంతం చేసుకోలేదు. అయినా కూడా బావా సినిమాలో ఆఫర్ దక్కించుకుంది. తెలుగులో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసిన ప్రణీత తమిళ్‌లో ఉదయన్ సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. కన్నడం, తెలుగు, తమిళ్ భాషల్లో వరుస సినిమాలు చేసిన ప్రణీత సుభాష్ సౌత్ ఇండియాలో మంచి పేరు దక్కించుకుంది. పవన్ కళ్యాణ్‌తో నటించిన 'అత్తారింటికి దారేది' సినిమాతో టాలీవుడ్‌లో టాప్ స్టార్ హీరోయిన్‌గా ప్రణీత నిలిచింది. తన సినిమాలతో పాటు సేవా కార్యక్రమాల కారణంగా ప్రణీత వార్తల్లో నిలుస్తూ ఉంది. ప్రణీత సినిమాలతోనే కాకుండా రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తున్న విషయం తెల్సిందే. వయసు పెరుగుతున్నా, తల్లి అయినా కూడా ప్రణీత చాలా అందంగా కనిపిస్తుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. తాజాగా మరోసారి ప్రణీత అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి అంతకు మించి అన్నట్లుగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వైట్ కలర్ షర్ట్ వేసుకున్న ప్రణీత పై బటన్ తొలగించి మరీ క్లీ వేజ్ షో చేస్తూ కవ్విస్తోంది. ఈ స్టైలిష్ అందాల ఆరబోత ఫోటోలకి నెటిజన్స్ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే అందం తో పాటు ప్రణీత కళ్లలో మెరుపు కనిపిస్తుందని అంటున్నారు.

## ఆసక్తికరంగా వచ్చివన వాడు గౌతమ్ టీజర్



యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటివలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ఎ గణేష్, కీలక పాత్రలు పోహిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463